విడి ప్రతి రూ.15/-

మార్చి 2011

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

మీలో ఎవనికైనను జ్ఞానము
కొదువగా ఉన్నయెడల
అతడు దేవుని అడుగవలెను.
యాకోబు 1:5



**దేవుడు జ్ఞానమును, తెలివిని, ఆనందమును అనుగ్రహించును**
ప్రసంగి 2:26

'Saviors heartbeat Ministries'

# 'యేసయ్య హృదయ స్పందన' పరిచర్యలు



## శాంతి, సువార్త మహాసభలు

సువార్త అందని మారు మూల ప్రాంతాలలో సువార్త సభలు నిర్వహించటం
దేవుడు మాకిచ్చిన దర్శనము, భారము.

## పాస్టర్లు, నాయకుల సెమినార్లు

గ్రామాలలో, మారుమూల ప్రాంతాలలో దైవ సేవ చేస్తోన్న
పాస్టర్లు, సువార్తికులు, సంఘ పెద్దలకు ప్రత్యేక బైబిలు సెమినార్లు






## ప్రార్థన మందిరాల నిర్మాణాలు

ప్రార్థన మందిరాల అసలులేని గ్రామాలలో
ప్రార్థన మందిరాలు నిర్మాణం

## అనాధ, పేద పిల్లలకు ఆశ్రయము

"లిటిల్ ఏంజల్స్ హోమ్" అనాధ పేదపిల్లలకు
భోజనము,వస్త్రాలు, స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు ఇంకా
ప్రతి అవసరతలను తీర్చుట





## పేద, వృద్ధ విధవరాళ్లకు చేయూత

పేదలు, వృద్ధులయిన విధవరాళ్లకు ఆర్థికంగా చేయూత
నివ్వగలుగుతున్నాము. ప్రభువు చిత్తమైతే వీరికి
ఒక ఆశ్రమాన్ని స్థాపించాలని ప్రార్థిస్తున్నాము.

చదవండి! **స్పందన** చదివించండి!!
ఆధ్యాత్మిక మాసపత్రిక

దేవుని మహిమార్థమై, యేసుక్రీస్తు వస్త్రపు చెంగు అయి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న
వేలాది తెలుగు కుటుంబాలకు ఆధ్యాత్మిక ఆశీర్వాదాలు పంచి యిస్తోన్న మాస పత్రిక.




మరిన్ని వివరాలకు: స్పందన, ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ -4, ఫోన్: 2456547

1976 - 2011 35 సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

*The largest circulated Telugu Christian monthly since 35 years*

మార్చి 2011 సంపుటి 35 సంచిక 3

వ్యవస్థాపకులు
**ఆచార్య ఆరార్కె మూర్తి**
ప్రచురణకర్త, సంపాదకులు
**డా॥ దేవసహాయం దండల**
గౌరవ సలహాదారులు
**ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి**
సహకారం
**పాస్టర్ పి. సురేశ్ బాబు**
సంపాదక వర్గం
**బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్,**
**బ్రదర్ ఆర్. ఎలూజై, రెవ. కె. జాన్ మోజెస్,**
**శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్**
సహాయ సంపాదకులు
**బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్**

## ఈ సంచికలో..

| | |
|---|---|
| రక్తం కార్చేటంత ప్రేమ | 6 |
| పరీక్షలు పరీక్షలు పరీక్షలు | 8 |
| అవకాశాన్ని జారవిడిచిన.. | 10 |
| భక్తి కేంద్రస్థానం | 12 |
| స్వస్థపరచు దేవుడు | 14 |
| కుటుంబ బాధ్యతలు | 16 |
| పోషకుడు | 22 |
| క్లుప్త ప్రసంగాలు | 28 |
| సొలొమోను షేబ | 25 |

మా అడ్రస్
**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**
51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్,
గుణదల, విజయవాడ - 520 004,
ఫోన్ : 0866- 2456547,
మొబైల్: 9490 11 3300/ 994 833 5222
*E-mail: spandana1976@gmail.com*

### స్పందన ఆఫీసుకు రావాలంటే...

విజయవాడలో, గుణదల సెంటర్ నుండి ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్‌లో ఉన్న పాత పంచాయితి ఆఫీసు సెంటర్‌కు రావాలి. ఇయస్ఐ హాస్పటల్ రోడ్డులో ఉన్న దేవాలయం, ప్రక్కనే ప్రగతి నివాస్ అపార్ట్‌మెంట్స్ ఉంటుంది. మొదటి అంతస్థులో రెండో అపార్ట్‌మెంట్

ఆఫీసు సమయం ఉ॥ 10 నుండి సా॥ 5 గం.

### చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాల్లో |
|---|---|---|
| 1 సంవత్సరం | ₹150 | $ 20 |
| జీవిత సభ్యత్వం | ₹2000 | $ 200 |
| పోషక సభ్యత్వం | ₹150 (ప్రతినెల) | $ 20 |

**ప్రత్యేక మనవి**

వాస్తవానికి ఒక్కో చందాదారునికి సుమారుగా రు.200/- కంటే ఎక్కువ ఖర్చవుతుంది. అందరికీ అందుబాటులో ఉండాలని సం. చందా రు.150 గానే ఉంచాము. పరిచర్య అభివృద్ధి కోసం ప్రార్థించి, ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవా కానుకలు పంపాలని మనవి. కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **(SPANDANA)** పేరు మీద మా అడ్రస్‌కు పంపాలి. మీ కానుక అందిన వెంటనే స్పందన ఆఫీసు నుండి ఉత్తరం రాస్తాము.

అకౌంట్ పేరు "స్పందన" (SPANDANA)

ఆంధ్రాబ్యాంక్, గుణదల (బ్రాంచ్), విజయవాడ
ఆన్‌లైన్ అకౌంట్ నం. 015810100016691

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రామవరప్పాడు (బ్రాంచి), విజయవాడ
ఆన్‌లైన్ అకౌంట్ నం. 31541230212

Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA** Printed at **Spandana Offset Printers**, Suryaraopet, VJA-2. Ph:2430148, For Spandana Graphics & Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.




### చదివే చెప్పేంత ఎదుగుదల

స్పందన ఎడిటర్ గారికి దేవుని నామములో వందనములు. స్పందన పత్రిక చదివి మేము ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నాము. ఇంకను విశ్వాసంతో బలపడుచున్నాము. పత్రిక చదివి ఇంకా ఇతరులకు చెప్పేటంతగా ఎదుగుచున్నందులకు మీకు ధన్యవాదములు.

**టి.పుష్పదేవి, నిజామాబాద్.**

### ప్రార్థన - జవాబు

ప్రియులైన దైవజనులకు వందనములు. గత నెలలో మా ప్రార్థన అంశములకు మీరు ప్రార్థించినందుకు మీకు వందనములు. ప్రార్థించిన ప్రతి అంశమునకు ప్రభువు జవాబు ఇచ్చారు. దేవునికి స్తోత్రములు. మీరు ప్రసారం చేస్తున్న టీ.వి కార్యక్రమాలు మాకు ఎంతో దీవెనకరంగా ఉన్నాయి. అనేక దైవమర్మములు తెలుస్తున్నాయి.

**వి.రోజ్‌మేరీ, తాడేపల్లిగూడెం.**

### క్రమంగా అందుతుంది

ప్రభువునందు అత్యంత ప్రియులైన స్పందన ఎడిటర్ గార్కి వందనాలతో గత సంవత్సరమంతయు పత్రిక క్రమముగా అందినది. మేము పత్రికను చదివి ఎన్నో ఆత్మీయ సత్యాలు తెలుసుకున్నాము. అందులో వ్రాయబడిన వ్యాసములు, ముఖ్యంగా మీరు రాస్తున్న ప్రసంగాలు మాకెంతో ఉపయోగకరముగా ఉంటున్నాయి. ఆరార్కేగారి ప్రసంగాలు బాగున్నాయి. మీ సేవకొరకు మేము అనుదినము ప్రార్థిస్తున్నాము.

**కె.పున్నయ్య, చీరాల.**

### ఆశీర్వదకరంగా

స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక ఎడిటర్‌గారికి వందనాలు. పత్రికను క్రమంగా చదువుతున్నాను. టి.వీ పరిచర్యను చూస్తున్నాను. మాకు ఎంతో ఆశీర్వాదకరంగా ఉంది.

**బి.విజయకుమార్, అనంతపురం.**

### దివ్యగ్రంథ పఠనం

అయ్యా, స్పందన పత్రికవారికి వందనములు, స్పందన పత్రికలోని గ.ను.క వలన (బైబిల్) దివ్యగ్రంథ పఠనం ఎక్కువగా చేయుచున్నాను. ఆత్మయందు ఆనందించుచున్నాను. పత్రిక మొదటి పేజి నుండి చివరి పేజీవరకు ఎన్నోసార్లు చదివి, ధ్యానించి మీ అందరి నిమిత్తము ప్రార్థించుచున్నాను. అలాగే ఆరార్కే గారి ప్రసంగాలు శ్రద్ధగా ధ్యానిస్తున్నాను. దేవసహాయం గారి ఆరోగ్యము కొరకు, చికిత్స కొరకు ప్రార్థిస్తున్నాము. మా సంఘము బలపడుతున్నది. ప్రార్థించండి.

**యమ్.మేరీ, విశాఖపట్నం.**

### గాయు ఆదర్శం

ప్రభువునందు సహోదరునికి వందనములు. సార్! మీరు ప్రకటిస్తున్న టీ.వి ప్రసంగ పరిచర్యలు ఎంతగానో నా జీవితమునకు తోడ్పడుతున్నాయి. మీరు ప్రకటించిన గాయు (సంతోష్)జీవితంలో ఆత్మీయముగా అభివృద్ధి, సత్యవంతుడుగా, విశ్వాసులకు తగినట్టుగా జీవించడాన్ని ప్రకటించారు. అది విని గాయులాంటి జీవితాన్ని జీవిస్తూ దేవునికి నమ్మకమైన సేవ చేయాలని ఆశపడుతున్నాను.

**యమ్.శ్యామ్‌సుందర్, మద్దెలచెరువు.**

### ప్రసంగ సహకారి

స్పందన పత్రిక చదువుకోవడానికి ఎంతో ఆధ్యాత్మికంగా ఉండటమే గాక, వాక్యము బోధించేందుకు చక్కని సహకారిగా ఉంటోంది. ప్రతి పేజి వాక్యము బోధించుటకు నాకు ఎంతో ఉపయోగపడుతుంది.

**పా॥.జయరాజు, మహారాష్ట్ర.**

## ఆణిముత్యాలు

క్రైస్తవ నీతి అనగా క్రీస్తు నీతి. అది దేవుని నీతి. అబ్రాహాము విశ్వాసులకు తండ్రి కదా! అతనికి లోతుతో వివాదం వచ్చింది. అబ్రాహాము కనపరచిన నీతి ఎంత ఉదాత్తమైనదో గమనించారా! అతడు అన్నాడు ఇదిగో లోతు ఈ దేశమంతా నీ యెదుట ఉన్నది గదా! దయచేసి నన్ను విడిచి వేరుగా ఉండు. నీవు ఎడమ తట్టుకు వెళ్ళిన యెడల నేను కుడితట్టుకు, నీవు కుటితట్టుకు తిరిగిన యెడన నేను ఎడమ తట్టుకు వెళతాను. అని అన్నాడు అబ్రాహాము. అ సూత్రం కనుక మన క్రైస్తవులు పాటిస్తే వేర్పాటు ధోరణులు ఉండవు. జగడాలు రావు. దేవుని కృప ఏమిటనుకున్నారు? అది యేసుక్రీస్తు నందు మనకు ప్రత్యక్షపరచబడినది. మన రక్షణకు దేవుని కృప ఆధారం. యేసుక్రీస్తు మరణాన్ని నిరర్ధకం చేశాడు. ఆయన జీవమును అక్షయతను వెలుగులోనికి తెచ్చాడు. ఇది దేవుని నిత్యసంకల్పం. మనకు పాప విముక్తి, రక్షణ వచ్చాయి అంటే పరిశుద్ధ జీవితం మనకు ప్రాప్తించింది అంటే ఇది కేవలం దేవుని కృపయే. నేనొక రహస్యం చెబుతాను. యేసు ఎవరనుకున్నారు? ఆయన పరమ పురుషుడు. ఆయన మతాలకు అతీతుడు. యేసు మతాలకు వ్యతిరేకి కాడు. ధర్మశాస్త్రానికి ఆయన విరొధి కాడు, కానీ వాటికి అతీతుడు. అందాక ఎందుకు! ధర్మశాస్త్రం మన చేత ఏది చేయించ లేకపోయిందో దాన్ని యేసు మనలో ఉండి అదంతా అప్రయత్నంగా జరిగేటట్లు చేస్తాడు. యేసూ, ఆయన ఆత్మ, విశ్వాసిలో సహజాతీతమైన సత్క్రియలు సహజంగా జరిగేటట్లు చేస్తాడు. ఇది అసలు సంగతి యేసుక్రీస్తు మనకు వీటన్నిటిలో మార్గం అవుతున్నాడు. అయితే అది ఆయన నడిచిన మార్గమే. యేసుప్రభువు మహా దేవుడు. విశ్వాసుల్లో ఎడతెగక ఉండే దేవుడు. ఆయన కారణములన్నిటికీ పరమ కారణం. యేసూ తను చేయంది ఏదీ మనలను చేయమనలేదు. తానే మనలో ఉండి అంతా మనచేత చేయిస్తూ తాను చేస్తున్నాడు. ఇదే అందరికీ బయలుపరచబడిన మర్మం. దైవాశీస్సులు. ఆమేన్!

క్రీస్తునందు భవదీయుడు - ఆరార్కె

**ప్రత్యేక గమనిక**

**స్పందన ద్వారా జరుగుతున్న సేవ కోసం పంపే కానుకలు, అలాగే స్పందన సంవత్సర చందాలు, జీవిత, పోషక సభ్యత్వాలు "స్పందన" (SPANDANA) పేరు మీదనే పంపాలని మనవి. సంస్థ ఆడిటింగ్ సౌకర్యాల కోసం ఇకనుండి ఎడిటర్ గారి పేరు మీద గాని, చీఫ్ ఎడిటర్ గారి పేరు మీద గాని వ్యక్తిగత పేరుల మీద పంపవద్దని మనవి.**

**-సంపాదకులు**

# మనలో మాట....

క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

మార్చి నెల శుభాకాంక్షలు మీకు ఫిలిప్పి 4.7 తో తెలియజేస్తున్నాను. ***"సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మీ తలంపులకును, మీ హృదయములకును కావలియుండును గాక!".***

గత 30 ఏళ్లుగా సేవలో అనేక మందిని కౌన్సిలింగ్ చేయటానికి ప్రభువు కృప చూపారు. అన్నయ్యా, నేను చేయని విషయాన్ని నా మీద మోపి నన్ను మానసికంగా కృంగదీస్తున్నారు. నేనేం చేయాలి? అని ఓ చెల్లి నాకు ఉత్తరం రాసింది. ఆ చెల్లికి రాసిన విషయాలే ఈ నెలలో మనలో మాటగా మీ ముందుంచుతున్నాను.

మన ప్రభువైన యేసుక్రీస్తును గురించి వాక్యంలో ఈ విధంగా మనం చదువుతాము. **న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తనను తాను అప్పగించుకొనెను. 1 పేతురు 2.23** మరో విధంగా చెప్పాలంటే, దేవుడు ఎప్పుడూ న్యాయంగానే తీర్పు తీరుస్తాడు, కాబట్టి తన విషయాన్ని దేవుని చేతికి అప్పగించాడు, అని ఇంగ్లీషు బైబిలుకు స్వేచ్ఛానువాదం.

మన ప్రభువు ఆయన మాటల్లో సహితం పరిపూర్ణుడు. ఆయనే అపార్థాలకు గురయ్యాడు అంటే ఆయన పిల్లలంగా మనమూ తప్పక అపార్థానికి గురవుతాము. అయితే ఒక్క మాట, ప్రతీసారి అపార్థం అని కొట్టి పారేయలేము. తెలుగులో పాత సామెత ఒకటి ఉంది. ***'నిప్పులేకుండా పొగరాదు'***. ఇలాంటి పరిస్థితుల ద్వారా మనం వెళ్లేటప్పుడు ఆత్మ పరీక్ష చాలా అవసరం. ప్రభువు సన్నిధిలో సరిచేసుకోవాల్సిన విషయాలేమైనా ఉంటే సరిచేసుకోవాలి.

అపార్థం, అన్యాయానికి గురియైనపుడు మన ప్రభువు ఏం చేశాడు? ధ్యానించి అదే విషయాన్ని మనమూ చేయాలి. మూడు ప్రాముఖ్యమైన విషయాలను ప్రముఖ రచయిత స్టాన్లీ గారు తెలియజేశారు.

**1) ప్రభువు సింహాసనా సీనుడు**

***"నీవు, నన్ను అపార్థం చేసుకోవచ్చు, కాని నా పరలోకపు తండ్రికి నా మనసేమిటో తెలుసు, నీవు నన్ను చులకనగా చూడవచ్చు, అయితే నా పక్షంగా నా దేవుడు ఉన్నాడు. నీవు ప్రధాన మంత్రి స్థానంలోనో, లేదా ప్రసిడెంట్ స్థానంలోనో కూచొని ఉండొచ్చు కాని పరమందు సింహాసనాసీనుడయిన వాడు నా పరలోకపు తండ్రి"*** తనను అపార్థం చేసుకుని, అన్యాయంగా ప్రవర్తించే వారియెడల, మానసికంగా ఇది మన ప్రభువు ఆలోచనా విధానం. మన ప్రభువు పిలాతుకు ఇచ్చిన సమాధానం గమనించండి. 'పిలాతు, ***నిన్ను విడుదల చేయటానికి లేదా సిలువ వేయటానికి నాకు అధికారము కలదని నీకు తెలియదా?*** అందుకు యేసు ***పరలోకం నుండి నీకు ఆ అధికారం ఇవ్వబడింది, అంతే తప్ప నా మీద నీకు అధికారము ఉండదు'.*** యోహాను 19. 10,11

**2) మౌనమే బంగారం**

కొన్ని సార్లు మనం మాట్లాడం, వాదించటం కంటే మౌనంగా ఉండటం ఎంతో ప్రభావం చూపుతుంది. మౌనంగా ఉండటం అంటే ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా ఉండటం కాదు గాని మన మనస్సులో మనకున్న నమ్మకం, నిశ్చయత ఎదుటి వారి అపార్థానికి వివరణ ఇవ్వటం చిన్న విషయంగా అనిపిస్తుంది. ప్రధాన యాజకుడు ***"నీవు ఏమి మాట్లాడవా?"*** అని ప్రభువును అడిగినపుడు "మన ప్రభువు మౌనంగా ఉండిపోయాడు". (మత్తయి 26. 62, 63). పిలాతు ***"నీ మీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా?"*** అని అడిగితే ప్రభువు ***"ఒక్క మాటకైనా"*** పిలాతుకు సమాధానమివ్వలేదు. అందుకనే పిలాతు చాలా ఆశ్చర్యపడ్డాడు. (మత్తయి 27. 13, 14)

**3) లేఖనాలు నెరవేరాలి.**

వాక్యంలో దేవుడు ఏం చెప్పాడో అవి వెలుగులో చెప్పబడిన మాటల్లాంటివి. చీకటిలో అంటే మన వ్యక్తిగత జీవితాల్లో ఎన్నడే గాని మనం వాక్యాన్ని అనుమానించకూడదు.

లేఖనాలను చదవటంలో బాల్యంనుండే ప్రభువు ఎంతో ఆసక్తిని కనబరిచాడు. పరిశుద్ధాత్ముని వలన తనను గురించి రాయబడిన లేఖనాలను మన ప్రభువు అర్థం చేసుకున్నాడు. లేఖనాల్లో తనను గురించి ఏమి చెప్పబడిందో ఆ ప్రకారం జీవించటానికి ఎడతెగని, నిరంతర ప్రయత్నం ప్రభువు చేశాడు. పేతురు ప్రధాన యాజకుని దాసుని కొట్టి, వాని చెవి తెగనరికినపుడు ప్రభువు పేతురుతో "నీ కత్తి నీ వరలో తిరిగి పెట్టు, కత్తి పట్టుకునేవారందరూ కత్తి చేత నశిస్తారు. ఈ సమయంలో నేను నా తండ్రిని వేడుకొంటే పన్నెండు సేనా వ్యూహములకంటే ఎక్కువమంది దూతలను ఇప్పుడే నాకు పంపడని నీవు అనుకొంటున్నావా?.... ***ఇలా జరుగకపోతే లేఖనం ఎలా నెరవేరుతుంది?*** (మత్తయి 26. 52-56). ఆధ్యాత్మిక జీవితాల్లో మరో మెట్టు ఎక్కించటానికి దేవుడు కొన్ని పరిస్థితులను మన జీవితాల్లో అనుమతిస్తాడు.

ప్రియ పాఠకులారా, నిత్య జీవితంలో మనం సాధారణంగా ఎదుర్కొనే సమస్య ఇది. దేవుని వాక్యం మనకిచ్చే హితవును స్వీకరించి ఆ ప్రకారం జీవించటానికి దేవుని ఆత్మసహాయం కోసం మనం అభ్యర్థిద్దాము. దైవాశీస్సులు.

ప్రభువు సేవలో మీ సోదరుడు

**దేవ**

## పరీక్షల కోసం ప్రార్థన

*సమస్త జ్ఞానానికీ ఆధారభూతుడా!*
విద్యనభ్యసించే భాగ్యంతో నన్నాశీర్వదించావు
మెరుగైన వసతులు నాకు ప్రసాదించావు
నీకు వందనాలు, నేను నిన్ను ఆరాధిస్తున్నాను.
నాకు విద్యనేర్పే గురువుల కోసం మీకు వందనాలు
నన్నే ఉన్నత స్థాయిలో చూడాలని నా కోసం బోలెడంత
డబ్బు ఖర్చు చేస్తోన్న నా తల్లిదండ్రులకోసం మీకు స్తుతులు

*తెలివితేటలకు 'ఊట'యైన ప్రభూ!*
నేను రాయబోయే పరీక్షల్లో మీ సాయం కోసం ప్రార్థిస్తున్నాను
మీరు లేకుండా నేనేమి చేయలేను, నాకు చేతనయినంతవరకూ
సిద్ధపడినప్పటికీ నీ కృపాశీర్వాదాలు నాకు ఎంతయినా అవసరం
నాకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించండి చదివిన విషయాలన్నీ
గుర్తుండటానికి సాయం చేయండి, పరీక్షలంటే కలతచెందక,
ఏకాగ్రత కలిగియుండుటకు సాయం చేయండి
*ప్రభూ!*
నేను పరీక్షలు రాసేటప్పుడు మీ సన్నిధిని నాతో ఉంచండి
కఠినమైన ప్రశ్నలను చూడగానే కంగారుపడకుండేట్లు సాయం చేయండి
ప్రతి ప్రశ్నకు నేను జవాబు రాసేటప్పుడు చురుకైన జ్ఞాపక శక్తిని
దయచేయుము. నాతో పాటు పరీక్షలు రాసే ప్రతి విద్యార్థిని దీవించుము
పేద విద్యార్థులమీద నీ కృప ప్రత్యేకంగా ఉంచుము.

*సర్వమును ఎరిగిన దేవా!*
నా పరీక్షాపత్రాలను దిద్దేవారి కోసం కూడా ప్రార్థిస్తున్నాను
ఎలాంటి పొరపాట్లు జరుగకుండా కాపాడండి
ప్రభూ, నీయందే నా నమ్మికయుంచియున్నాను, నీ పిల్లలను నీవు
సిగ్గుపడనియ్యవు, 'నా దేవుడు సమస్తాన్ని నా కోసం చేస్తాడు'
దేవుని వాగ్దానాలు ఎన్నడూ తప్పిపోవు తనయందు భయభక్తులుగలవారి
హృదయవాంఛలను దేవుడు తీరుస్తాడు అని స్తుతిగానము చేస్తున్నాను.
*సర్వోన్నత దేవా!*
ఐగుప్తులో యోసేపునకు జ్ఞానమిచ్చి దీవించినవాడవు
బబులోనులో దానియేలును హెచ్చించినవాడు నీవే
నిన్ను నమ్మిన నేను, నిన్ను ఘనపరచటానికి నన్ను దీవించుము.
సర్వ జ్ఞానియైన యేసుక్రీస్తు నామమున అడుగుచున్నాను. ఆమెన్!



- ఆచార్య ఆరార్కే

# రక్తం కార్చేటంత ప్రేమ

యేసుక్రీస్తు ఇప్పుడు పరలోకంలో ఉన్నాడు ఆయన విశ్వాసులమైన మన పక్షాన దేవునికి విజ్ఞాపన చేస్తున్నాడు. దేవుడొక్కడే, దేవునికి మనకు మధ్య వర్తి ఒక్కడే, ఆయన యేసుక్రీస్తు అనే నరుడు. అనగా దేవనరుడు. ఆయన యొక్క మధ్యవర్తిత్వం అనగా ఆయన యాజక పరిచర్య నిరంతరాయంగా కొనసాగుతున్నది. పరలోకంలో ఉండికూడ ఆయన తన మానవత్వాన్ని విడువలేదు. అయితే ఇక్కడ ఉన్న మనం ఒక ముఖ్య విషయం గుర్తించాలి. పరిశుద్ధాత్మ మనలో ఉండి మనలో యేసు చైతన్యం కలిగిస్తున్నాడు. యేసుప్రభువు అన్నాడు. నేను పరలోకానికి వెళ్ళి అక్కడ నుండి పరిశుద్ధత్మను మీలోకి పంపుతాను. నేను లేని లోటు ఆయనే తీరుస్తాడు. మిమ్ములను సర్వసత్యంలోకి నడిపిస్తుంటాడు. అందుకే మార్కు 3:29 అంటుంది. పరిశుద్ధాత్మ విషయం దూషణ చేసేవాడు ఎప్పటికీ క్షమాపణ పొందడు. నిత్యపాపము చేసినవాడై ఉండిపోతాడు. పరిశుద్ధాత్మే లేకపోతే యేసు మరియ గర్భంలోకి ఎలా రాగలడు.

### యేసు రాజ్యం

ఈ రోజున మనం ఈ లోకంలో యేసుక్రీస్తుకు సమకాలీనులం. యేసు ఇప్పటివాడు. ఏ తరానికి ఆ తరమే యేసు ప్రజలకు విశ్వాసుల ద్వారా ప్రత్యక్షమవుతూనే ఉన్నాడు. మనము ఇప్పుడు ఏం చేయాలి? యేసు రాజ్యం రాబోతున్నదని ప్రకటించాలి. ప్రసంగించాలి. ప్రజలకు అర్థమయ్యే రీతిగా సాధరణ మాటలతో చెప్పాలి, తర్కించాలి, ప్రజలను ఒప్పించాలి. ధైర్యంగా మాట్లాడాలి, చర్చించాలి. అపొస్తలుడైన పౌలు తన చివరి రోజుల్లో ఇదే పని చేశాడు. అ.కార్య 19:8.

### యేసురక్తం

ఈ సందర్భంలో మరోమాట చెబుతాను. మనలో మనసాక్షి అని ఉన్నది. అదే అంతర్వాణి. మనకు మనసాక్షి ప్రభోదం అలారం మోగినట్టు వినపడుతూనే ఉంటుంది. క్రీస్తుయొక్క రక్తం మనలను శుద్ధి చేస్తుంది. మనలను సజీవ దేవుని సేవకోసమై సిద్ధం చేస్తుంది. యేసు రక్తం శుద్ధికరణల రక్తం. మనం నిర్జీవ క్రియలను విడిచిపెట్టాలి. అనగా



మతాచారాలను విసర్జించాలి. మతబాషను బహిష్కరించాలి. ప్రజాభాషలో అందరికి అర్థమయ్యేటట్లు మాట్లాడాలి. దైవసేవకుల మనస్సాక్షి క్రీస్తు రక్తం చేత కడుగబడినదై ఉండాలి. ఈ రోజున దైవసేవకులు దేవుని రాజ్యాన్ని ప్రచారం చేయాలిగానీ, మత ప్రచారకులనే మాటను అనిపించుకోకుడదు. యేసుక్రీస్తులాగే మనము దేవుని రాజ్య ప్రభోధాలకు అంకితమై పోవాలి. యేసుక్రీస్తు తన సిలువ మరణ పర్యంతము తన తండ్రికి ఎంతో విధేయుడు కనుక మనం కూడా దేవుని చిత్తాన్ని శిరసావహించాలి. విశ్వాసులు తమ ఆధ్యాత్మిక వయస్సునందు ఎదుగుతూ ఉండాలి. దైవసేవకులు విశ్వాసులకు బలవర్ధకమైన ఆహారం తినిపించాలి. లేకపోతే వారు దేవునికి సంజాయిషీ చెప్పుకోవాలి.

## మూడు ముఖ్యమైనవి

అపొస్తలుడైన పౌలు తన ఆధ్యాత్మిక కుమారుడైన తిమోతికి ఉత్తరం రాస్తూ అన్నాడు. 1తిమో 1:5 ఉపదేశసారము ఏదనగా పవిత్రహృదయం నుండి మంచి మనస్సాక్షి నుండి నిష్కపటమైన విశ్వాసమునుండి మంచి మనస్సాక్షి నుండి నిష్కపటమైన విశ్వాసమునుండి కలిగే ప్రేమ. మూడు ముఖ్యమైన జ్ఞానేంద్రియాలు ఉన్నాయి. పవిత్ర హృదయం అనగా హృదయశుద్ధి. ఇది లేకపోతే దేవుడు కనబడడు. మంచి మనస్సాక్షి మనలో ఉండి మనకు యుక్తాయుక్త విచక్షణను బోధించే "అలారం". అది గణ గణ మోగుతుంది. అలాగే మన విశ్వాసానికి కర్త యేసు. దానిని కొనసాగించేవాడు యేసు. విశ్వాసం మనది. కృప ఆయనది. ఈ మూడు బింధువులు కలిసినప్పుడు. మనలోకి పరిశుద్ధాత్మ ప్రేమను కుమ్మరిస్తాడు. ఇంతకంటే మనకు కావలసింది ఇంకేమున్నది.

## యేసు పేమ

యేసు ప్రభువు ఈ లోకానికి ఎందుకు వచ్చాడు? ప్రజలచేత పరిచారం చేయించుకోటానికి కాదు ప్రజలకు పరిచారం చేయడానికి అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనంగా తన ప్రాణం ఇవ్వడానికి వచ్చాడు. యేసు ప్రభువుకు ప్రజలంటే ఎంతో ప్రేమ. ప్రాణం పెట్టెంటంత ప్రేమ. రక్తం కార్చేటంత ప్రేమ. ఆయన రక్షితప్రజలతో తన రాజ్యాన్ని స్థాపించడానికి గొప్ప వెల చెల్లించాడు. రోమా 14:17 అంటుంది. దేవుని రాజ్యము భోజనమో పానమో కాదు గాని నీతి సమాధానము పరిశుద్ధాత్మయందలి ఆనందం. దేవుని రాజ్యంలోకి అది అక్షరాల రాకముందే యేసు మనలను ప్రవేశపెట్టాడు. ఇది పరిశుద్ధాత్మ చేసిన పని దేవుని రాజ్యభావనలో పరిశుద్ధాత్మ ఆనందంతో మనము నిండిపోతాము. అది పవిత్ర రాజ్యం. మనము దేవుని రాజ్యం కోసం ప్రత్యేకించబడ్డాము. అందుచేత పాపానికి దూరంగా ఉండాలి. యేసుప్రభువు ఈ లోకంలో అనగా పాపులందరి మధ్య పాపము లేనివాడుగా జీవించాడు. ఆయన ఈ లోకంలో ఈ భూమి మీద నడిచినప్పుడు అటూ, ఇటూ తొట్రిల్లకుండా నడిచాడు. సమతౌల్యం పాటించాడు. యేసు తప్ప లోకంలో ఉన్న ప్రజలందరు పాపులు. ఆయన పాపరహితుడుగా జీవించాడు. తనను తాను మనకు ఇచ్చివేసుకున్నాడు. మనకోసం రిక్తుడయ్యాడు. దరిద్రుడయ్యాడు. కానీ ఆయన పరలోక మహిమైశ్వర్యముగల రాజు, ప్రభువు. అందుచేత ఆరోహణుడై మనకు ఎన్నోన్నో ఈవులు పంపించాడు.

## యేసు ప్రేమ మాటలు

యేసు ఈ లోకంలో ఎలా జీవించాడు అనుకుంటున్నారు? ఆయనకు తన తండ్రి మీద ఎంతో గొప్ప నమ్మకం. తండ్రి గీచిన గీతను దాటలేదు. సిలువ వేయబడుతూ కూడా నీ చిత్తమే సిద్ధించును గాక అంటూ తండ్రికి ప్రార్ధన చేశాడు. ఈ లోకంలో ఉండగా ఆయన ప్రేమ మాటలు మన చెవుల్లో గుసగుసలు పోయింది. ఆయన పరిశుద్ధత గళమెత్తి నినాదం చేసింది. ఆయన మహావేదనలో గుండా నడిచాడు. శారీరక, ఆధ్యాత్మిక వేదన ఊహాతీతమైనది. తన యెదుట ఉంచబడిన మహిమను చూచి వేదనను కూడ వెనక్కి నెట్టేసి ముందడుగు వేశాడు. నీ ప్రియ క్రైస్తవ సోదరీ, సోదరులారా! యేసులాగా ఉండాలని మన కోరిక. ఈ కోరిక తీరాలంటే ఆయన మహా కృప మనకు కావాలి ఇంతే సంగతులు. దైవాశీస్సులు ఆమేన్!

## స్టూడెంట్స్ స్పెషల్



- డా॥ దేవ దండల

# పరీక్షలు! పరీక్షలు! పరీక్షలు!

మార్చి నెల వచ్చిందంటే 'చదువుకునే' పిల్లల భవిత 'మారి'పోతుందనే చెప్పు కోవాలి. ఈ రోజుల్లో చదువు'కొనే' పరిస్థితులు కూడా ఉన్నాయనుకోండి. అయితే మన పిల్లలకు కొన్నిసలహాలు సంప్రదింపు కావాలి. ఈ విషయాలు తెలియక చాలా మంది పిల్లలు కంగారు పడి, చక్కని భవిష్యత్తును పాడు చేసుకుంటుంటారు. ముందుగా తెలుసుకోవాల్సిన విషయం ప్రభువునందు విశ్వాసముంచిన వారు కంగారుపడకూడదు. **"విశ్వసించువాడు కలవరపడడు"** యెషయా 28:16 మానసికంగా, శారీరకంగా, ఉద్రేకపరంగా, ఆధ్యాత్మికంగా మీకు సాయపడే కొన్ని విషయాలు ఈ వ్యాసంలో పొందు పరుస్తున్నాను.

### 1. ప్రార్థన

**"ప్రతి విషయంలో ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియజేయుడి"** ఫిలిప్పీ 4:6. మీరు పరీక్షలకోసం ఏ సబ్జెక్టు సిద్ధపడుతున్నా కొన్ని నిమిషాల ప్రార్థనతో ప్రారంభించాలి. పరీక్షలు రాసే పిల్లలు చాలా మంది ఏమనుకుంటారంటే యేసయ్యకు మన ఆత్మసంబంధమైన జీవితాన్ని గురించే చెప్పాలి అనుకుంటారు కాదు మన దేవునికి మన జీవితంలోని ప్రతి విభాగం తెలిసివుండాలి. ప్రార్థనలో మనం ఆయనకు ఆయా విషయాలన్నీ సమర్పించాలి.

మన దేవుడు నీవు అభివృద్ధి చెందాలని, అన్ని విషయాలలో నీవు వర్ధిల్లాలని, నీవు విజయం పొందాలని ఆశించే దేవుడు.

ప్రార్థించటం వలన దేవుడు నీకు దగ్గరగా ఉంటాడు, దేవుడు నీకు సమీపంగా ఉన్నాడన్న ఆలోచనే నీకు గొప్ప ధైర్యానిస్తుంది. ప్రార్థించే నీవు పరీక్షల సమయంలో ప్రశాంతగా ఉండగలుగుతావు.

### 2. సాకులు చెప్పటం మానాలి.

చాలా మంది పిల్లలు పరీక్షలకు ముందు రోజుల్లోనే పుస్తకాలు పట్టుకుంటారు. కొందరు పిల్లలయితే ఎంత భక్తులవుతారో!! అంటే సంవత్సరం అంతా చదవకుండా పరీక్షలకు ముందు ఓ ప్రార్థిస్తూనే ఉంటారు!! అది సరైన విధానం కాదు. దేవుడు నీకప్పగించిన చదువు అనే ఈ బాధ్యతలో కష్టపడాలి, దేవుని సాయాన్ని కోరాలి. పరీక్షలు వచ్చేదాకా చదవకుండా పరీక్షలముందు చదివితే చాల్లే అనుకుంటే నిన్ను సోమరితనమనే శోధనలోనికి నడిపిస్తాయి. చాలా మంది చదవక ఫెలవుతారు, కాని ఎన్ని కారణాలు వెదుక్కుంటారో చెప్పటానికి!! పరీక్షలు భారభరితమైనవే! అయితే మీ సామర్థ్యాన్ని అవి అంచనా వేస్తాయి. మీరు నేర్చుకునేవారినిగా చేస్తాయి. నీకు చేతనయినంత నీవు కష్టపడుతూ నేర్చుకోగలిగినదంతా నేర్చుకోవాలి. పరీక్షలు మరీ కష్టమనిపిస్తే మీ టీచర్, తలిదండ్రులు, స్నేహితులతో, యూత్ లీడర్స్‌తో చర్చించాలి. కొన్నిసార్లు వారిచ్చే సలహాలు మీకు చాలా ఉపయోగమవుతాయి.



**3. ముందుగానే ప్లాన్ చేసుకోవాలి.**

దేవుని బిడ్డగా నీ సమయాన్ని నీవు సద్వినియోగం చేసుకోవాలి. సబ్జెక్టును ఎలా చదవాలి అనే విషయంలో నీకో ప్రణాళిక, ప్లాన్ ఉండాలి. సంవత్సరాంతపు పరీక్షలు వారం, రెండు వారాల్లోనే వుంటాయి కనుక ప్లానింగ్ చాలా అవసరం. ఏ సబ్జెక్టుకు ఎక్కువ సమయం కేటాయించాలి? ముందుగా వచ్చే పరీక్ష ఏమిటి? తరువాత? ఏ సబ్జెక్టులను నేను రివ్యూ చేసుకోవాలి? ఈ విషయాల్లో మీ టీచర్స్, అనుభవం ఉన్నవారు ఇచ్చే సూచలను పాటించాలి. ఎలా చదవాలని తీర్మానించుకున్నారో షెడ్యూల్‌నంతటినీ ప్లాన్డ్‌గా రాసుకుని ఉంచుకుంటే ఏది చదవాలి, ఎలా చదవాలి అనేది మీకు వివరంగా తెలుస్తుంది.

**4. గ్రూప్ స్టడీ మంచిది**

**ఒంటరిగా ఉండటం కంటే ఇద్దరు కలిగి యుండుట మంచిదని ప్రసంగి 4:7 చెబుతుంది.** కొంతమందితో కలిసి చదవటం నీకు సపోర్ట్‌ను, సహాయాన్ని అందిస్తుంది. ఒకరితో ఒకరు చర్చించుకోవాలి. ఒకరిని ఒకరు ప్రశ్నించుకుని సమాధానాలు రాబట్టాలి. కష్టతరమయిన ప్రశ్నలకు సమాధానలు తెలిసినవారు వివరణ ఇవ్వాలి. చిన్న, చిన్న ప్రశ్నలుగా ఒకరిని ఒకరు అడగటం చాలా సాయపడుతుంది. సరదాగా నవ్వుకుంటూ ఉండాలి. పనిచేసే మిషన్‌కు ఆయిల్ ఎలా సహకరిస్తుందో జీవితంలో హాయిగా నవ్వటం అంత సహకరిస్తుంది. గ్రూపు స్టడీ ప్రారంభించే ప్రతి సారి ఏ సబ్జెక్టులో ఏది ఎవరికి అర్థం కావటంలేదో దాని విషయమై ఒకరికోసం ఒకరు ప్రార్థించుకోవాలి. అప్పుడు సమస్యను మీరొక్కరే పరిష్కరిస్తున్నట్లు ఉండదు. గ్రూప్ స్టడీలో కేవలం చదువు మీద మాత్రమే దృష్టి ఉంచాలి.

**5. సమతుల్య ఆహారం తీసుకోవాలి.**

కడుపునిండా తింటే నిద్ర వస్తుంది, అలాగని అసలు తినక ఇంతా కష్టపడి తీరా పరీక్ష రాసే సమయానికి కళ్లుతిరిగి పడి పోతుంటారు. మరి ముఖ్యంగా ఆడ పిల్లలు. స్వీట్స్ తినటం వలన ఎక్కువ శక్తి వస్తుంది.మీ మెదడును బలపరచే నట్స్, ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్, మాంసాహారులయితే చేపలు తినటం కూడా చాలా మంచిది. నిద్ర రాకుండా ఉండటానికి కొంచె శక్తి వచ్చినట్లు ఉండటానికి డయిట్ కూల్ డ్రింక్స్, బలాన్నిచ్చే డ్రింక్స్ మంచిది.

**6. చాలినంత రెస్టు తీసుకోవాలి.**

**"దేవుడైన యెహోవాయే నా ఆశ్రయము"** కీర్తన 91 పరీక్షలకు చదివేటప్పుడు చాలినంత నిద్రపోవటం చాలా అవసరం. లేక పోతే మీరు వూరికే అలసిపోతారు, టెన్షన్‌గా ఫీలవుతారు. నిద్రలేమి వలన చేసే పొరపాట్లు చాలా ఉంటాయి, పరీక్షా ఫలితాలలో ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తాయి. పరీక్ష ముందు రోజు, పరీక్ష రోజు కనీసం 4 నుండి 6 గంటలు రాత్రి పోవాలి. మరి ముఖ్యంగా రాత్రి 11 నుండి ఉదయం 4 గం. వరకూ మీరు తీసుకునే విశ్రాంతి మీకు ఎంతో శక్తినిస్తుంది.

**7. ముందే పరీక్షలు రాయండి.**

అంటే పాత క్వశ్చన్ పేపర్స్ తీసుకుని వాటికి అన్సర్లు రాయటం, అలాంటివి మీరు ప్రాక్టీస్ చేయటం వలన పరీక్ష రోజు పెద్దగా టెన్స్‌గా ఫీలవరు.

పరీక్షలంటే భయపడకుండా నా దేవుడు నాకు తోడున్నాడని ధైర్యంగా ఆడుతూ పాడుతూ పరీక్షలు రాయండి. ప్రభువు కృప మీకు తోడైయుండును గాక! ఆల్ ది బెస్ట్! గాడ్ బ్లెస్ యు!

**PRAYER BEFORE EXAMS**

Dear Jesus,

Today I will have my examinations. You know how important they are to me. So I am humbly asking Your gracious help and divine assistance. I pray to You, my dear Jesus, please never let me panic nor get nervous, just let me be at ease and give my very best. Please never let me guess nor rely on pure luck, but enlighten my mind and let me think clearly. Please never let me resort neither to chances nor to dishonesty, but let me work to the fullest of my ability. I pray for Your guidance that as I think. I may find the right solutions, I may be able to correctly answer the questions. I may solve those difficult problems. I ask O Lord, Your intercession that as I write, I may not be distracted but be more concentrated. I may not be in a hurry nor take the exams too lightly.

Today, O my Jesus, I will take my examinations. Let me with Your help, give my best effort. Let me, because of You, receive the best and fruitful results.

Amen.



ఆర్.ఎలూజై

# అవకాశాన్ని జారవిడిచినా..

అంగరంగ వైభవంగా ప్రారంభమైన ప్రపంచ క్రికెట్ టోర్నీ ఇప్పటికే భారత ఉపఖండాన్ని, మరి ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులను ఉర్రేతలూగించేస్తుంది. అనిశ్చితికి మారుపేరైన ఈ ఆటలో, ఆ రోజు ఎవరు బాగా ఆడితే వారిదే విజయమని క్రీడా పండితులు ఘంటాపథంగా చెపుతుంటారు. అప్పర్ కట్లు, స్విచ్ షాట్లు, రివర్స్ స్వీప్‌లు, టాప్ స్కూప్‌లతో అలరించడమే గాక, గుగ్లీలు, యార్కర్లు, దూస్రాత వంటి పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టే ఈ ఆటలో మజా అంతా క్యాచ్‌ల్లోనే ఉంటుందనీ, అసలు ఆటను ఉత్కంఠభరితమైన మలుపులు తిప్పే ఈ క్యాచ్‌లే విజయానికి పునాది అనీ (Catches win Matches) విశ్లేషకులు అంటుంటారు. అలా 1983 వరల్డ్ కప్‌లో కపిల్ దేవ్ వెనుకకు పరుగెడుతూ పట్టిన హైలైట్ క్యాచ్‌ను భారత అభిమానులు ఇప్పటికీ జ్ఞాపకం చేసుకుంటేనే ఉంటారు. ఇలా చెప్పుకోదగిన హైలైట్ క్యాచ్‌లు ఎన్నో ఉన్నాయి. గానీ, ప్రత్యేకమైన రెండు క్యాచ్ కథల్ని మాత్రం క్రీడాభిమానులు తప్పకుండా తెలుసుకోవాల్సిందే. వాటి ప్రత్యేకత ఏంటంటే, అవి రెండూ పట్టుకోలేక వదిలేసినవే.

## ఆసక్తి - ఆవేదన

మొదట క్యాచ్ సంగతేంటంటే, 1979 ప్రపంచకప్ ఫైనల్లో, ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ 'జెఫ్రీ బాయ్‌కాట్' ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను, వెస్టిండీస్ దిగ్గజం క్లైవ్‌లాయిడ్ నేలపాలు చేశాడు. తరువాత 'బాయ్‌కాట్'105 బంతులు జిడ్డాడి చేసిన స్కోరు 57 పరుగులు అతని తరువాత బ్యాటింగుకు దిగిన వీరులందరూ, భారీ షాట్లకు ప్రయత్నించి వికెట్లు సమర్పించుకోవడంతో, విజయం చివరకు వెస్టిండీస్‌నే వరించింది. ఇక రెండో క్యాచ్ విసయానికొస్తే, 1999 ప్రపంచకప్ సూపర్ సిక్స్ మ్యాచ్‌లో, ఆస్ట్రేలియా సారధి 'స్టీవ్ వా' ఇచ్చిన క్యాచ్‌ను, సౌతాఫ్రికా మెరుపు గిబ్స్ చటుక్కున అందుకున్నాడు గానీ, అత్యుత్సాహంతో మళ్ళీ దాన్ని గాల్లోకి ఎగరేశాడు. తిరిగి అందుకునేలోగానే బంతి చేజారి పోవడం, ఆట ఆస్ట్రేలియన్లు గెలవడం, తరువాత అన్నీ వెంటవెంటనే జరిగిపోయాయి.



పైరెండు సందర్భాల్లోనూ, ఒకరు క్యాచ్ వదిలేస్తే జట్టు గెలిచింది. మరోకరు వదిలేస్తే జట్టు ఓడింది. క్రికెట్ చరిత్రలో ఇలాంటి ఉదహరణలు లెక్కకు మిక్కిలిగా ఉంటాయి. అయితే అద్భుతమైన అవకాశాలను నేలపాలు చేసుకున్న సందర్భాలు దైవగ్రంథంలో కూడా కనిసిస్తాయి. వాటిలో కొన్ని ఆసక్తిని కలిగిస్తే, మరికొన్ని ఆవేదనను మిగిలుస్తాయి.

## సౌలు

ఎక్కడో ఎఫ్రాయిము మన్యంలో గాడిదలను వెతుక్కుంటూ తిరుగుతున్న కీషుకుమారుడిని (1సమూ 9:1-4) దేవుడు ఎంపిక చేసుకుంటే, దైవజనుడు అతని తలపై తైలం పోసి రాజుగా అభిషేకిస్తే, దేవుని ఆత్మ అతని మీదికి బలంగా వచ్చింది (1సమూ 10:10). గనుక అతడు ప్రవక్తలతో కూడా ఉండి ప్రకటించడం మొదలు పెట్టాడు. అది చూచిన జనులు, "సౌలు కూడా ప్రవక్తలలోనున్నాడా!" అని ఆశ్యర్యపడి పోయేంతగా అతడు ఆత్మలో లీనమైపోయాడు. అలాంటి సౌలు, అధికారం చేతికొచ్చిన తరువాత సాహసించి దైవజనుడు చేయవలసిన బలి అర్పణ అతడే అర్పించ పూనుకున్నాడు. (1 సమూ 13:8-14) అంతేగాక, అమాలేకీయులను, వారికున్న సమస్తాన్ని నాశనం చేయాలని దేవుడు ఆజ్ఞాపిస్తే జనులకు జడిసి, దోపుడు సొమ్ముకు ఎగబడి దేవుని దృష్టికి కీడు చేశాడు (1 సమూ 15:3,24,19). నిజానికి అతని రాజ్యాన్ని ఇశ్రాయేలీయుల మీద సదాకాలము స్థిరపరచాలని (1 సమూ 13:13) దేవుడు అనుకున్నాడు గానీ అత్యుత్సాహంతో సౌలు చేసిన అవివేకపు పనులు అతని కొంపముంచేశాయి. దేవుడిచ్చిన రాజ్యం కాస్తా అతని చేజారిపోయింది. తర్వాత అతని పొరుగువాడైన దావీదుకు (1 సమూ 15:28) అప్పగించబడింది. అనాలోచింతంగా ప్రవర్తించి, అందివచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడిచిన సౌలు, ఆ తదుపరి ఎంత ప్రయత్నించినా, పోగొట్టుకుంది మాత్రం తిరిగి పొందలేకపోయాడు.

## నలుగురు మిత్రులు

ఇదిలా ఉంటే, బానిసలుగా చెరపట్టి తెచ్చిన వారిని కొంచెం కనికరించి, రాజు బల్ల వద్దనుంచి భోజన పదార్థాలను ఏర్పాటు చేస్తే, వద్దని వదులుకుంటూ, దేవునికి ఇష్టునిగా ఉండేందుకు కష్టపడడానికే ఇష్టపడ్డాడా దానియేలు (దాని 1:8). ఇక అతని స్నేహితులైన అజర్యా, మిషాయేలు, హనన్యాల సంగతి సరేసరి. రాజైన నెబుకద్నెజరు నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపకుండా (దాని 3:12) రాజాజ్ఞను తిరస్కరించడమే గాక, వారు మనసు మార్చుకోవడానికి రాజు ఇచ్చిన ఆఖరి అవకాశాన్ని కూడా చేజేతులా వదులుకొని, (దాని 3:15) చావడానికే సిద్ధపడ్డారు. ఈ సంఘటనలో మానవమేధస్సుకు అర్థంగాని ట్విస్టు ఏంటంటే, ఈ ముగ్గురు మిత్రుల్నీ అగ్నిగుండంలోనికి విసిరేసిన వారు మాడి మసైపోయారు (3:22). వీరు మాత్రం అగ్ని గుండమంతా కలియదిరిగి, బ్రతికి బయటికొచ్చారు. దానియేలయితే సంస్థానానికే అధిపతి అయిపోయాడు. ఈ నలుగురు తమకు వచ్చిన అవకాశాల్ని వదులుకున్నా, అందలాన్ని అధిరోహించారు.

చాలా అద్భుతంగా ఉంటాయి దైవగ్రంథంలోని సత్యాలు. దేవుని కోసం నిలబడే అవకాశాన్ని వదలకుండా పట్టుకొన్నారీ నలుగురు మిత్రులు. అందుకు భిన్నంగా ఉన్న (లోక సంబంధమైన) ఎంతటి అవకాశాన్నైనా తేలిగ్గా వదులుకున్నారు. అందుకే వారు ఊహకే అందని ఉన్నతమైన స్థితిలో నిలువబడ్డారు.

ఇక సౌలు విషయాని కొస్తే, జనుల మెప్పుకోసం, యుద్ధంలో దోపుడు సొమ్ముకోసం, దేవుని ఆజ్ఞకు విధేయునిగా నిలిచే అద్భుతమైన అవకాశాన్ని చేజేతులా వదులుకున్నాడు. చివరకు ఉన్నదంతా పోగొట్టుకున్నాడు. ఆ విధంగా, లోక సంబంధమైన ప్రాధాన్యతలకన్నా దైవ సంబంధమైన ప్రాధాన్యతలే మిన్నయైనవని, ఈ వృత్తాంతాలలో నుంచి మనం గ్రహించగలం. అలాంటి మిన్నయైనవి జార విడుచుకుంటే ఉన్నవన్నీ అన్నీ మరలా పొందుకుంటామనీ ప్రభువు తన శిష్యులతో (మార్కు 10:28-30) తేటగా తెలియజెప్పాడు. అందుకే "నేను ప్రకటించిన ఉపదేశమును గట్టిగా పట్టుకొనియెడల ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందుదురు" (1 కొరిం 15:2) అని పౌలు కొరింథీయులకు చెప్పిన హితాన్ని పాటిస్తూ కలిగియున్న రక్షణలో స్థిరంగా నిలిస్తే (ప్రక 2:25, 3:11) అన్నింటా గెలుపు మనదే అవుతుంది. ఆయనిచ్చు జీవకిరీటం జయించు వారందరికీ సొంత మవుతుంది.



రెవ. T.S.R ప్రసాద్‌రెడ్డి

# భక్తి కేంద్ర స్థానం

**"మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము." 2 కొరింథీ 4:17**

భక్తాగ్రగణ్యుడైన పౌలు కొరింథులో ఉన్న దేవుని సంఘానికి పరిశుద్ధాత్మ ద్వారా వ్రాస్తున్న మాటలివి. క్రొత్త నిబంధన సంఘానికి పరిశుద్ధాత్మ దేవుని ప్రత్యక్షత ప్రకారం పునాదులు వేసి, సార్వత్రిక సంఘానికి విధినిషేదములు తెలియపరచిన అపొస్తలుడైన పౌలు భక్తుడు, ఆనాటి అపొస్తలులందరి ప్రతినిధిగా చెబుతున్న మాటలివి "మేము దృశ్యమైన (కంటికి కనబడే ఈ లోక సంబంధమైన) వాటిని చూడక, అదృశ్యమైన (భౌతిక నేత్రములకు కనబడని పరలోక సంబంధమైన) వాటినే నిదానించి చూచుచున్నాము" అని వ్రాస్తున్నాడు. ఈ సంగతి ప్రస్తుత దినములలో ప్రభు పాద సేవకు సమర్పించుకుంటున్న యవ్వనస్థులకు ఎంతో ప్రాముఖ్యమైన మూలపాఠం.

## పరలోక ప్రత్యక్షతలు

సంఘ చరిత్ర ప్రారంభ దినములలో ప్రభుని పాదసేవకు అంకితమై, శ్రేష్టమైన ఘనమైన పరిచర్య చేసిన దైవభక్తులు ఈ లోకసంబంధమైన సిరిసంపదలను గానీ, భోగభాగ్యాలను గానీ, వస్తు వాహనములను గానీ, లోక సుఖములను గానీ, విలాసవంతమై జీవన శైలిని గానీ ఏనాడు కోరుకొనలేదు. దేవుడు అప్పగించిన సత్య ఉపదేశానికి అంకితమై, దేవుని రాజ్యవిస్తరణ కోసం అహర్నిశలూ ప్రయాసపడుతూ, నిత్యము దైవసన్నిధిలో పరలోక ప్రత్యక్షతలు పొందుతూ జీవించినట్లు లేఖనం తెలియజేస్తూ ఉంది.

అంతేకాదు, ఆనాటి ఆ భక్తులందరూ తాము ఏదైతే ఆచరించారో ఆ శ్రేష్టమైన భక్తి జీవితాన్నే సంఘానికి నేర్పించారు. తమ సందేశాల ద్వారా విశ్వాసుల మనస్సులను ఆత్మ సంబంధమైన వాటివైపుకు కేంద్రీకరించమని ఉపదేశించారు.

ఫిలిప్పీ పత్రిక 4వ అధ్యాయం 8వ వచనంలో "ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవిరమ్యమైనవో, ఏవి ఖ్యాతి గలవో వాటిమీద ధ్యానముంచుడి" అని విశ్వాసులకు బోధించాడు. అనగా అసత్యమైన వాటి మీదికి, అన్యాయమైన వాటిమీదికి, అనవసరవాటిమీదికి వ్యర్ధమైన ఈ లోక సంబంధమైన వాటి మీదికి మీ మనస్సును వెళ్ళనీయకుడని స్పష్టంగా తెలియజేస్తున్నాడు. మనం ధ్యానముంచవలసిన వాటిని స్పష్టంగా తెలియపరుస్తున్నాడు. కొలస్సీ 3:1,2 వచనాలను గమనిస్తే.. "..పైనున్న వాటినే వెదకుడి.., పైనున్న వాటిమీదనే గానీ భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి" అని చాలా స్పష్టంగా బోధిస్తున్నాడు.

ఈ కొలబద్ధ (ప్రమాణం) ప్రకారం పరిశీలిస్తే ఈ దినములలో ఎంతమంది యవదైవసేవకులు ఆదిమకాలపు దైవజనులను పోలి



జీవిస్తున్నారు? ఎంతమంది ఉపదేశకులు ఆదిమకాలపు భక్తులవలె పైనున్న వాటిని వెదకమని విశ్వాసులకు బోధించగలుగుతున్నారు?

## సిరి సంపదలు

దేవుని చేత పిలువబడ్డామని ఘనంగా చెప్పుకుంటున్న మనము మన మనస్సును అధిక సమయం దేనిపైన నిలుపుతున్నాము? పరీక్షించుకుందాం. విచారకరమైన సంగతేమిటంటే ప్రస్తుత కాలంలో దైవసేవకు సమర్పించుకుంటున్న యవ్వనస్థులలో అధికశాతం ఈ లోకసంబంధమైన సిరిసంపదలను, కీర్తి ప్రతిష్టలను సంపాదించుకోవటమే ధ్యేయంగా పెట్టుకొని పరిచర్య ప్రణాళిక సిద్ధం చేసుకుంటునట్టుగా కనిపిస్తూ ఉంది. అంతేకాదు విశ్వాసులకు అదే ఎక్కువగా బోధిస్తున్నారు.

మన "భక్తి" కేంద్రస్థానం గురించి కాకుండా, భక్తి ద్వారా ఈ లోకంలో పొందగలిగిన ఐశ్వర్యాలను గూర్చి మాత్రమే బోధిస్తున్నారు. బైబిల్ గ్రంథంలో అబ్రాహాము, దావీదు వంటి భక్తులు పొందిన ఇహలోక ఆశీర్వాదములను గూర్చి మాత్రమే ప్రసంగిస్తూ, వాటిని పొందటమే భక్తి యొక్క లక్ష్యం అన్నట్టుగా బోధిస్తున్నారు. ఎంత విచారం!

"ప్రియులారా, ఒక ప్రధాన సంగతిని గమనించాలి అబ్రాహాము గానీ, దావీదుగానీ ఏనాడూ ఈ లోక సంబంధమైన ఆశీర్వాదములను వెదకలేదు, వాటికోసం వారు ప్రాకులాడినట్టు, వాటికోసం ఎక్కువ ప్రార్థించినట్టు బైబిల్లో ఎక్కడా ఆధారములు లేవు. దేవుని నిత్యకృప ద్వారా ఈ లోక విషయాలలో వారు వారు బహుగా ఆశీర్వదింప బడినప్పటికీ వారు ఏనాడూ తమ మనస్సును వాటిపైన కేంద్రికరించలేదు.

దేవుడు అబ్రాహామును బహుగా ఆశీర్వదించినప్పటికీ అతడు మాత్రం దేవుడు తనకి ఇవ్వబోయే శాశ్వత బహుమానమును గూర్చి ముందుగా ఎరిగినవాడై (ప్రత్యక్షత పొందు కున్నవాడై) ఆ శాశ్వత బహుమానం వైపుకే తన మనస్సును నిలుపుకొని జీవించాడని హెబ్రీ 11:9,10 వచనాలలో పరిశుద్ధాత్మ దేవుడు స్పష్టంగా తెలియజేస్తున్నాడు.

దేవుడు మనలను ఆశీర్వదించాలన్న సదుద్దేశ్యంతో మనకు అన్నీ అనుగ్రహిస్తుంటాడు. మన మనస్సును, నేత్రములను ఈ అశాశ్వతమైన సంపదలవైపు కాక దేవుని వైపు కేంద్రీకరించుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఇందుకు అబ్రాహాము, దావీదు, మోషే వంటి మహాభక్తుల జీవితాలే మనకు మంచి ఉదాహరణ.

## నిత్య బహుమానం

యవ్వనస్థుడైన మోషే వంటి భక్తి జీవితంలో కూడా ఇదే లక్షణం కనిపిస్తుంది. మోషే ఐగుప్తు ధనంకంటే, అధికారం కంటే, విలాసవంతమైన జీవితం కంటే "క్రీస్తు కొరకు జీవించట ద్వారా కలిగే నిత్యబహుమానం నందే దృష్టి ఉంచాడు" అని హెబ్రీ 11:24-26 వచనములలో (చివర) వ్రాయబడి ఉంది. అంటే ఈ లోక సౌభాగ్యముల కంటే దేవుని నిత్యరాజ్యములో దేవుడు అనుగ్రహించే శాశ్వత దీవెనలు పొందాలని, ఆ బహుమానం పొందటానికి ఎన్ని సంవత్సరములు క్రీస్తు పక్షంగా శ్రమపడవలసి వచ్చినా వెనుకాడక, ఆ నిత్యబహుమానం మీదనే నిరంతరం తన దృష్టిని నిలిపాడట. ఎంతగొప్ప ప్రత్యక్షత!

భక్త శ్రేష్టుడైన దావీదు తాను మహారాజైనప్పటికీ ఏనాడూ విలాసవంతమైన జీవితంలో ఆనందించక, నిరంతరం దేవుని ముఖప్రసన్నతలో దివ్యవాక్యధ్యానములో అధికంగా ఆనందించినట్టు దైవలేఖనం సాక్ష్యమిస్తూ ఉంది. నిత్యమూ దైవప్రత్యక్షతలు పొందుతూ, వాటిని కీర్తనలుగా రచిస్తూ జీవించాడు. తాను బ్రతికినంతకాలం ఈ లోక సౌభాగ్యాలను అభివృద్ధి చేసుకోవాలనే తపనతో కాక, తన శేషజీవితాన్ని దైవధ్యానంలో, దేవుని మందిరంలో గడపాలనే కాంక్షతో బ్రతికాడు. (కీర్తన 27:4)

మనము మన మనోనేత్రాలను, మనస్సును దేవుని వైపే నిలపాలని పరిశుద్ధాత్ముని కోరిక. ఎందుకంటే దావీదు జీవించిన కాలపు సమాజము కంటే, యోసేపు జీవించిన కాలపు సమాజము కంటే నేటి సమాజం అన్ని విషయాలలో దిగజారిపోయింది. మనం మరింత జాగ్రత్తగా మన యాత్రను, సేవను కొనసాగించుకోవాలి. ఎంతటి భక్తుడైనా సులువుగా పడిపోవడానికి అనుకూలంగా ఉన్న దినాలివి. అందుకే మన పరిశుద్ధ విశ్వాస యాత్ర క్షేమంగా, విజయవంతంగా కొనసాగాలంటే హెబ్రీ 3:1 వచనం ప్రకారం "అపొస్తలుడును, ప్రధాన యాజకుడైన యేసు మీద లక్ష్యముంచుడి" మన భక్తికి కేంద్రస్థానం - యేసే! యేసువైపు చూస్తూ మన ఎదుట ఉన్న విశ్వాసపు పందెపు రంగంలో పరుగెత్తుదాం. దైవాశీస్సులు! ఆమేన్!

## మారిన జీవితాలు

- వెంకటేశ్వర్లు, అమెరికా

# స్వస్థపరచు దేవుడు

**"మీ దేవుడైన యెహోవా వాక్కువిని ఆయన దృష్టికి న్యాయమై నది చేసి ఆయన ఆజ్ఞలకు విధేయులై కట్టడలన్నీ అనుసరిస్తే ఐగుప్తీయుల రోగాలు మీకు రానీయను."**

**నిర్గమ 15:26**

దేవుని ఘనమైన నామమునకు స్తుతిస్తోత్రము వందనాలు చెల్లిస్తున్నాను. నా పేరు వెంకటేశ్వర్లు కాలేరు. వరంగల్ జిల్లా తాళ్ళ పూసపల్లి గ్రామములో ఒక హిందూ కుటుంబములో పుట్టి పెరిగాను. మా తల్లిదండ్రులకు మేము యిద్దరము సంతానము. నేను మా చెల్లెలు సునీత. మా చెల్లికి బాల్యంలో 5 సంవత్సరాల వయస్సులో గుండె జబ్బు వున్నదని డాక్టర్లు చెప్పారు. మాకు ముందుగా అప్పటికే మా తల్లిదండ్రులకు నలుగురు పిల్లలు పుట్టి చనిపోయారు. మాది చాలా పేద కుటుంబము. చెల్లి సునీత గుండె జబ్బు వల్ల మరల మేము అశాంతి, దుఃఖంలో నుండగా మా యింటిలో వేదనను గమనించిన ప్రక్క యింటి వారు మమ్ములను ఓదార్చి ప్రేమతో మాట్లాడేవారు. వారు నమ్మిన యేసుక్రీస్తు రోగాలు బాగుచేస్తాడని, నమ్ముకోమని సలహా యిచ్చారు. అవసరములో ఆదుకునే దేవుడు క్రీస్తని నమ్మి మా చెల్లి వారంతా ప్రార్థించే క్రీస్తు సంఘానికి వెళుతుండేది. నాకు ఆసక్తి లేక కొంతకాలం పట్టించుకోలేదు. తరువాత క్రీస్తును వెంబడిచుటకు చాలా నిరాకరించినను ఏదో ఒక సహాయం దొరుకుతుందన్న ఆశతో క్రీస్తును ప్రేమిస్తూ చర్చికి అందరం వెళ్ళాము. మా చెల్లికి గుండె జబ్బు ఎక్కువయింది. (CMRY) ఛీఫ్ మినిస్టరు రిలీఫ్ ఫండ్‌నకు ప్రయత్నించాము. అది రాలేదు. స్థానిక ఎం.ఎల్.ఎ. గారికి మా గోడు వినిపించాము. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రార్థనా మందిరానికి క్రమము తప్పక వెళ్ళేవాళ్ళం. అద్భుతంగా మా అందరి ప్రార్థనలు ప్రభువు ఆలకించారు. మా చెల్లికి అధికారుల ద్వారా ఆపరేషన్ వసతి ఏర్పాట్లు జరిగింది. చివరకు పూర్తి స్వస్థత చేకూరింది. యీ గొప్ప అద్భుత అనుభవం కేవలం క్రీస్తును నమ్ముట వలనని గ్రహించి మరింత గొప్ప విశ్వాసంతో క్రీస్తును ప్రేమించాము.

నాకు షుగరు వ్యాధితో నుండు రోజుల్లో 1997లో బాగా జ్వరం వచ్చింది. ఆ బాధలు తగ్గిన వెంటనే మోకాలినెప్పి ఆరంభ మయింది. మోకాళ్ళు బిగిసిపోయి ముడుచుకొను స్థితి లేదు. దీనికి ప్రత్యేక ఆపరేషన్ చెయ్యాలన్నారు. యీ రోగానికి లక్ష లేదా 75 వేల రూపాయల ఖర్చు కావచ్చునని అంచనా వేశారు. కూలీ చేసుకొని బ్రతికే మా తల్లిదండ్రులు ఏ రీతిగా ఖర్చులను ఎదుర్కోగలరు? ఏమీ దిక్కుతోచని స్థితిలో నలిగిపోయాం. నా భార్య మీనా ప్రత్యేక శ్రద్ధ వహించి డాక్టర్ల సహకారం అర్థించింది. నా భార్య అక్క శర్మిలీ యేసును నమ్మిన విశ్వాసి. ప్రభువును నమ్మితే మంచి జరుగుతుందన్న ఆశతో మమ్ములను నమ్ముకోమని ప్రోత్సహించింది. మేము దైవజనులైన రాజారెడ్డిగారి ద్వారా నూనెతో ప్రార్థన చేయించుకొన్నాను. దేవుని ఆశ్రయించగా కొద్దిరోజులలో యేసు ప్రభువు నా పట్ల దయ చూపిస్తాడని మా తల్లిదండ్రులకు చెప్పారు. మీ బిడ్డకు మంచి మార్గం చూపించి రక్షిస్తారు. ఆయన నేనే మార్గం, సత్యం, జీవమని నమ్మాలి అన్నారు.

ఆ తర్వాత నా భార్య అక్క నడిపింపులో వెళ్ళిన ప్రార్థనలో "బాబూ వెంకట్, ప్రభువు నిన్ను స్వస్థపర్చు శక్తిమంతుడు. ఎవరి సహాయము లేకుండా నడుచుట మీరు చూస్తారు. అద్భుతము జరుగు సమయమిదే" అన్నారు. ఆ క్షణంలో ప్రభువు నన్ను తాకి స్వస్థపరచారు. ప్రయిజ్ ద లార్డ్

నా కుటుంబం ఆర్థిక పరిస్థితులు పోషణ మొత్తము నాపై పడింది. నా భార్యకు గతంలో అన్యదేవుళ్ళపై నమ్మకముండేది. కానీ ఫలితం లేదని గ్రహించి అందరం నమ్మిన క్రీస్తును ప్రేమించుట కారంభించింది. ప్రభువు దయవల్ల ఆమెలో నమ్మకం కల్గి క్రీస్తును నమ్మింది. దగ్గరలో దైవమందిరానికి అందరమూ వెళ్ళి క్రీస్తును ఆరాధించే వారము.



యిలోగా నా స్నేహితులలో కొందరు అమెరికాలో ఉద్యోగంలో చేరిపోయారు. నాకయితే ఆశ ఉంది. నాకు సహాయము చేయువారెవరూ లేరు. తరువాత అధికారుల ప్రోత్సాహంతో అమెరికాలో ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టి దేవుని ప్రార్థించుకున్నాను. ప్రభువే నాకు అనుకూలతనిచ్చారు. వీసా ఇంటర్వ్యూకు వెళ్ళినపుడు నాతో వచ్చిన వారిని నిరాకరించి నాకు మాత్రం లభించిన వీసాను బట్టి చాల ఆశ్చర్యపడి దేవుని స్తుతించి ఘనపర్చాను. కొద్దిరోజుల తర్వాత మా అధికారుల సహకారం ప్రోత్సాహంతో వీసాకై అమెరికా ప్రయత్నించాను. ఫిలిప్పీ 4 : 13 : "నీలో తలాంతులున్నాయి. తప్పక ప్రయత్నించు" అనగానే నన్ను బలపర్చువానియందే సమస్తము చేయగలను అనే ధైర్యంతో అమెరికాలో ఉద్యోగం పొందాను. ఈ అనుభవం కేవలం దేవుని కృప. దేవుని దయవల్ల నాకు ఉద్యోగం వచ్చిందని గ్రహించిన నా స్నేహితులు, వారు కూడా ప్రార్థించి ఉద్యోగాన్ని పొందారు.

2007 సంవత్సరము డిసెంబరులో అమెరికాలో ప్రవేశించాను. ఒక్కసారి మాత్రం స్వదేశము ఆంధ్రప్రదేశ్ వచ్చి వెళ్ళాను. చాలా ఖర్చు అయినందున అప్పుల పాలయ్యాను. ఉద్యోగములో జీతం చాలేది కాదు. చాల దుఃఖపడ్తూ ఉండేవాడిని. మొదటిగా దేవుడికి ప్రాధాన్యతనిస్తూ అప్పులను తొలగించమని ప్రార్థించేవాడిని.

ప్రభువు నా దీన ప్రార్థన ఆలకించగా మెల్లగా అప్పులన్నీ తీరిపోయాయి. గతంలో నాకు షుగరు వ్యాధి గుర్తించిన రోజుల్లో వచ్చిన రక్తపు గడ్డలు తిరిగి వచ్చాయి. చాల బాధపడేవాడిని. తిరిగి ఇండియా చేరాలని ఆశించాను. ఎందుకో ఎంత దిగులుగా నున్నను క్రీస్తును ప్రేమించుట మానలేదు. నా బలహీన స్థితిని బట్టి ప్రత్యేక ఆస్పత్రిలో నార్త్ కారోలీనాలో వైద్యం చేయించుకొనే అవకాశం కల్గింది. నా శరీరంలో గడ్డలు 5 ప్రత్యేక స్థానంలో ఉన్నాయి గనుక ఆపరేషన్ అవసరమన్నారు. వారికి నర్సింగ్ హోమ్ లేనందున నాకు చాల ఇబ్బందిగా ఉండగా చాల ప్రాధేయపడి వేడుకున్నాను. నా గోడు విన్న డాక్టరు గారి మనస్సును ప్రభువే తాకినందున వెంటనే రికమెండేషన్ ద్వారా డ్యూక్ యూనివర్శిటీ హెల్త్ సిస్టమ్‌లో చేరాను. ఒంటరిగా 25 రోజులు గడిపాను. నా బాధను ఒక్క దేవునితో తప్ప ఎవరితో చెప్పలేదు. నాకు సన్నిహిత మిత్రుడు ప్రభాకరరెడ్డి నన్ను చాలా ప్రేమిస్తూ ధైర్యం చెప్పేవాడు. అతను అవసరంలో ఆదుకున్న స్నేహితుడు, నేను అనుకొనే భుజము వంటివాడు. నా ఆస్పత్రి చికిత్స నిమిత్తము నేను కట్టవలసిన సొమ్ము దాదాపు 10 లక్షల రూపాయలు మరలా తీవ్ర ఆందోళన ఆరంభమయింది. అయినా నేను చాల ధైర్యంలో నున్నట్లు అందరితో ప్రేమగా మాట్లాడేవాడిని.

నాలోనున్న వేదనను గ్రహించిన ఒక వ్యక్తి నాకు మంచి సలహానిచ్చారు. నేను ప్రార్థన చేసుకొని చారిటీ ట్రస్టు వారికి నా దీనస్థితిని విన్నవించుకున్నాను.

నా చెల్లి సునీత చాల గొప్ప విశ్వాసి. చికాగోలో పాస్టరుగానున్న అజరయ్య గారు, శశికళ గార్ల రక్షణ స్వరం ప్రోగ్రాము వినుట ద్వారా ఆమె విశ్వాసము అధికము కాగా ఎంతో ఆనందంతో నన్ను వారికి పరిచయం చేసింది. వివిధ ప్రాంతాలవారు ఆదివారం ఆరాధనలో ఫోను ద్వారా ఏకీభవించి ప్రార్థించేవారు. నా పరిస్థితులన్నీ వివరించగా వారిద్దరితో పాటు శుక్రవారం వేళ విజ్ఞాపన ప్రార్థనలో నా పేరు నమోదయింది. సాధ్యమైనంత వరకు ప్రార్థనలో ఏకీభవించి ఆత్మీయ మేలు పొందుచున్నాను. దీనికి గుర్తుగా నాకు వచ్చిన ఉత్తరంలో నీవేమీ బాకీలేవు. ఏ బిల్లూ కట్టనవసరం లేదు అన్నారు. హల్లెలూయ. ప్రభువు మహాదయ నాపై నిలిచింది. సెల్‌ఫోను బృందంతో స్తుతించి నా దీన సాక్ష్యాన్ని వివరించగా అందరూ ఆనందించారు.

పాస్టరు దంపతుల ప్రార్థన, హెచ్చరికలు వారి ఆప్యాయత నాకు మా చెల్లికి తల్లిదండ్రులకు ఎంతగానో ఆదరణ నిచ్చేవి. రెండవదిగా ఏ సమస్య మమ్ములను బాధించిననూ, ఏ సమయంలోనైనా ఏ అవసరంలో నైనా యేసు చాలును అనే నినాదాన్ని ప్రయోగిస్తూ ప్రార్థన విజ్ఞాపనలు అందించగా ప్రేమతో భారంతో అందరూ నా సంక్షేమం కొరకు ప్రార్థించుట గొప్ప అనుభవం. ఒకసారి మా అమ్మకు నాన్నకు చాలా బాధపడే వ్యాధులు సంభవించగా ఫోను ద్వారా ప్రేయర్ సెల్‌ను సమీపించాము. వెంటనే స్వస్థత లభించింది.

నా జీవిత గమ్యం యేసే. నా వ్యధలందంతా యేసే తగిన జవాబునిచ్చి విడిపించి ఆదరిస్తున్నారు. నా జీవితంలో మరణ పర్యంతము క్రీస్తును వెంబడించాలి. ప్రార్థించాలి. సహవాస బలం పొందాలి. వాక్యధ్యానాన్ని నిరంతరం చేయాలి.

అతి పేదరికంతో అసహాయస్థితిలో అనారోగిగా నున్న నా పట్ల దేవుడు చూపిన దయ గొప్పది. సంతోషం శాంతికి నిలయం క్రీస్తే. సంతోషం పొంగుచున్నది. యేసు నన్ను రక్షించిన నాటి నుండి నేటివరకు సంతోషం పొంగు చున్నది. ఆమెన్. హల్లెలూయ.

**(శ్రీమతి గ్రేస్ విజయగారి "భూదిగంత యేసుసాక్షులు" పుస్తకం నుండి)**



రెవ॥ విఆర్కే మూర్తి

# కుటుంబ బాధ్యతలు

(గత సంచిక తరువాయి)

**పక్షపాతం చూపకండి.**

తల్లిదండ్రులు పిల్లలందరిని ఒకేరీతిగా ప్రేమించాలి. ఆడపిల్లలైనా, మగపిల్లలైనా ఒకటిగానే చూడాలి. ఆడపిల్లలని చిన్నచూపు చూడకూడదు. మగపిల్లలని ఎక్కువ ప్రేమించకూడదు. అందరు దేవుడిచ్చిన సంతానం. ఆడ, మగ అనే భేదము చూపకూడదు. నేటిదినాలలో చాలమంది పక్షపాతం చూపుతున్నారు. మగబిడ్డ పుడితే మేము పెంచుకుంటాము. ఆడపిల్ల అయితే ఎవరికైనా ఇస్తాము. తల్లిదండ్రులారా ఆడపిల్లలైనా, మగపిల్లలైనా సమానముగా ప్రేమించండి. పక్షపాతం చూపకండి. పక్షపాతం చూపితే పక్షవాయువు వస్తుందేమో జాగ్రత్త! ఇస్సాకు ఏశావును ప్రేమించాడు. రిబ్కా యాకోబును ప్రేమించింది. ఈ తల్లిదండ్రుల పక్షపాత వైఖరి పిల్ల మధ్య కలహము రేపుంది. తల్లిదండ్రులు పిల్లలందరిని సమానంగా ప్రేమించాలి. ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే మనస్సు ఉండకూడదు. ఇది కలహాలకు దారి తీస్తుంది. పిల్లలందరికొరకు ప్రార్ధన చేయాలి. మీ పిల్లలు మిమ్ములను గూర్చి మంచి సాక్ష్యము ఇవ్వాలి. ప్రభువుకు మహిమ కలగాలి. ఆడపిల్లలు తీసుకుపోయేవారు, మగపిల్లలు తెచ్చేవారు అనే ప్రమాదకరమైన చెడ్డ ఆలోచనలు మనలోనుండి తొలగించాలి. దేవుని దృష్టిలో ఇద్దరు సమానులే. అందుకే తల్లిదండ్రులు ఆడపిల్లలను, మగపిల్లలను సమానంగా ప్రేమించాలి. పక్షపాతం చూపకూడదు.

**పిల్లలతో కొంత సమయం**

నేటి దినాలలో చాలామంది తల్లిదండ్రులు ఒత్తిడి పనులలో ఉంటున్నారు. పిల్లలతో గడిపే సమయం లేకుండా పోతుంది. తల్లిదండ్రుల ఆదరణ లేక ఇతరుల సలహాలు తీసుకొని చెడుపోతున్నారు. ఏదిఏమైనా తల్లిదండ్రులు తప్పక కొంత సమయం పిల్లలతో గడపటం దీకెనకరం. ముఖ్యంగా యువతీ, యువకులకు తల్లిదండ్రులు మంచి సలహాలు ఇవ్వాలి. చెడ్డ స్నేహాలను గురించి, మత్తుపానీయాలను గురించి, దురాలవాట్ల ద్వారా కలిగే కష్టనష్టములను గూర్చి, నేడు జరుగుచున్న ఘోరాలను గురించి వివరించి చెప్పాలి. యవత పవిత్రంగా బ్రతకాలని వాక్యములో నుండి కొన్ని సంగతులు వారికి నేర్పాలి. తల్లిదండ్రులు పిల్లలతో కలసి వాక్య ధ్యానంలోను, ప్రార్ధనలోను, స్తుతి ఆరాధనలోను గడపాలి. పిల్లలకు డబ్బును ఎలా వాడుకొనాలో పవిత్రగ్రంధములోని పవిత్రమైన ఫెక్కును గూర్చి వివరించి చెప్పాలి. వివాహమునకు ముందు ఏ విధమైన అక్రమ సంబంధాలు పెట్టుకోకూడదని హెచ్చరించాలి. డబ్బును వృధా చేయకూడదని, దేవుని మహిమ కొరకు వాడాలని పిసినితనము కలిగి ఉండకూడదని నేర్పాలి. డబ్బును ఆరాధించకూడదని



దేవుణ్ణి ఆరాధించాలని బోధించాలి. పిల్లలకు తల్లిదండ్రులే మంచి బోధకులు.

**వివాహము**

వివాహము అన్ని విషయములలో ఘనమైనది. వివాహ వ్యవస్థను దేవుడు ఏర్పరచి పవిత్రపరిచాడు. వివాహ విషయమై మొదట ప్రార్థించాలి. దేవుని చిత్తమునకు లోబడాలి. కట్నాలకు పేరుప్రతిష్టలకు ప్రాధాన్యత ఇవ్వక దేవుని చిత్తమును తెలుసుకోవాలి. వివాహ వయస్సునకు వచ్చిన పిల్లల విషయమై తల్లిదండ్రులు ప్రత్యేకంగా ప్రార్థించాలి. అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకు విషయమై దేవునికి ప్రార్థించాడు. దేవుని చిత్తమునకు అప్పగించాడు. దేవుడు ఇస్సాకునకు రిబ్కాను సిద్దపరచాడు. దేవుని చిత్తానుసారంగా వివాహములు జరిగితే కుటుంబాలు దీవింపబడతాయి. లేనియెడల ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. కుటుంబ సంతోషం దెబ్బతింటుంది. వివాహములలో దేవుని పిల్లలు లోకపద్ధతి పాటించి పప్పులో కాలెయ్యకూడదు. కష్టము తెచ్చుకో కూడదు. దేవుడు మనకిచ్చిన పిల్లలు మొదట దేవుని పిల్లలే. వివాహ విషయంలో మన పిల్లల మీద మనకెంత శ్రద్ధవున్నదో దేవుడు కూడా అంతకంటే ఎక్కువ శ్రద్ధ కలిగియున్నాడు. అందుకే మనం దేవుని చిత్తం కొరకు కనిపెట్టి ప్రార్థించాలి. వివాహ సంబంధాలు చూసేటప్పుడు అందము, అంతస్తు, చదువు, కట్నం ముఖ్యంగా చూడకండి. డబ్బు కాదు ముఖ్యం దేవుని చిత్తం. నేటి దినాలలో చాలామంది దృష్టి డబ్బు మీద పెడుతున్నారు. దేవుని చిత్తమును ఎదిరిస్తున్నారు. కష్టములు కొని తెచ్చుకుంటున్నారు. కట్నాలను నీవు ఆశిస్తే, కష్టములు కూడా దానివెంట వస్తాయి. దేవుని చిత్తమును జరిగిస్తే కటుంబములో ఆనందం. దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరము నిలుస్తాడు, గెలుస్తాడు.

**మంచి యీవులను ఇవ్వాలి.**

మత్తయి 7:10. మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవులు నియ్యనెరిగియుండగా పరలోకమందున్నమీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటే ఎంతో మంచి యీవులనిచ్చును. తల్లిదండ్రులు పిల్లల విషయమై శ్రద్ధ తీసుకోవాలి. వారికి మంచి యీవులు సిద్ధపరచాలి. నాగరికత పెరిగిన నేటి దినాలలో కూడా తల్లిదండ్రులు పిల్లల విషయమై నిర్లక్ష్యము కలిగి ఉంటున్నారు. చదువు విషయంలోను, ఆరోగ్య విషయము లోను, క్రమశిక్షణ విషయములోను తల్లిదండ్రులు వైఫల్యమును చూస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలు కూడా రోజుకు ఎంతోకంత సంపాదిస్తే చాలని వారి భవిష్యత్‌ను పాడు చేస్తున్నారు. బాలకార్మికులుగా మార్చేస్తున్నారు. వారికి చదువు లేకపోవడం కారణంగా కొంతమంది చెడు అలవాట్లకు బానిసలౌతున్నారు, చెడిపోతున్నారు. తల్లిదండ్రులకు దూరమైపోతున్నారు. పిల్లలు మంచిగా చదువుకోని మంచి జీవనోపాధి పనులలో వారు ప్రవేశించులాగున తల్లిదండ్రులు శ్రద్ధతీసుకోవాలి. మంచి చేతి పనులు వారికి నేర్పించాలి. పిల్లల కొరకు తల్లిదండ్రులు వారి రాబడిలో కొంత పొదుపు చేయాలి. పిల్లలను దరిద్రులుగా చేయకూడదు. చాలామంది తల్లిదండ్రులు పొదుపు చేయకుండ వారి ఇష్టానుసారముగా డబ్బును వృధాగా ఖర్చుపెట్టి అప్పులు చేసి పిల్లలను అప్పులు పాలు చేస్తున్నారు. తల్లిదండ్రులారా! మీరు పొదుపు చేసి మీ పిల్లలకు మంచి యీవులు సిద్దపరచండి. అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోకండి. పిల్లలకు తిప్పలు మిగల్చకండి. జాగ్రత్తపడండి, మీ రాబడిలో కొంచెము పొదుపు చేసి మీ పిల్లలకు ఇవ్వండి. మీ పిల్లలు మిమ్ములను గూర్చి మంచి సాక్ష్యము చెప్పగలుగునట్లు వారిని సిద్ధపర్చండి. కొందరు పిల్లలు మా తల్లిదద్రులు మమ్ములను పాడు చేశారు అని చెడ్డ సాక్ష్యము చెబుతున్నారు. ఎంత విచారణకరం. తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పకపోవటం వల్ల తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి అంతా త్రాగుడుకు, జూదాలకు, వ్యభిచారము లకు తగలబెడుతున్నారు. పకీరులై పోతున్నారు తల్లిదండ్రులు పిల్లలకు మంచి యీవులు సిద్ధపరచి, మంచి ప్రవర్తన కూడా వారికి నేర్పాలి. ప్రతి విషయంలో దేవుని మీద వారు ఆధారపడునట్లు నేర్పించాలి. మరికొందరు తల్లిదండ్రులు పిల్లలకు మంచి యీవులు సిద్దపరచకుండా అన్ని దేవుడే చూచుకుంటాడు అని గాలికి వదిలేస్తారు. ఇది వాక్యానుసారమైన పద్ధతికాదు. ఇది సైతాను ఆలోచన. దుష్టుని ఆలోచన చొప్పున నడువకండి. పరిశుద్ధాత్మ ఆలోచనలకు లోబడండి. మీరు సోమరులై దేవుని మీద నెట్టేయకండి. 2 కొరింథీ 12:14 పిల్లలు తల్లిదండ్రుల కొరకు కాదు. తల్లిదండ్రుల కొరకు మంచి యీవులు సిద్దపరచాలి. దైవాశీస్సులు..ఆమేన్!

# మరనాత వేద పాఠశాల -హైదరాబాదు

**Accredited by the Asia Theological Association (ATA)**

**Member - Christ for the Nations Association of Bible Schools, USA**

**Maranatha Veda Patasala - Hyderabad**



"...కోత విస్తారముగా ఉన్నది గాని పనివారు కొద్దిమందియే..."
దైవ సేవకులుగా ఉండగోరువారికి తర్ఫీదు ఎంతో అవసరం, దేవుని సేవను మరింత పటిష్టంగా చేయుటకు తర్ఫీదు ఎంతో ఉపయోగ పడును. కనుక మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు.



Distance Education 1st Batch

| కోర్సు | విద్యార్హత | కాలము |
|---|---|---|
| B.Th. (E.M) Distance Education | - Inter pass and above | 3 - 6 Years |
| B.Th. | ఇంటర్ పాస్, ఆపైన | 3సం॥ |
| DBS | 10వ తరగతి పాస్, ఆపైన | 2సం॥ |
| CBS | 10వ తరగతిలోపు వారికి | 1సం॥ |

## తెలుగు/ఆంగ్ల మాధ్యములలో విద్యాబోధన





ఆసక్తి గల యువతీ యువకులు అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ నిమిత్తం **రూ.100/- M.O.** పంపి పొందగలరు.

## అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి



## ప్రత్యేకతలు

- సుశిక్షితులైన, అనుభవము గల ఉపాధ్యాయ బృందం
- సైద్ధాంతిక, ఆచరణాత్మక సబ్జెక్టుల సమన్వయం
- వ్యక్తిగత శ్రద్ధ, సలహా సహకారం
- యువతీ యువకులకు ప్రత్యేక వసతులు కలవు
- సువార్త క్యాంపుల ద్వారా పరిచర్యకు అవకాశం
- వేలాది పుస్తకములతో కూడిన లైబ్రరీ
- స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్స్‌లలో ప్రాథమిక శిక్షణ
- **వేదవిద్య పూర్తి చేసిన వారికి సంఘస్థాపన, సేవార్థమైన ప్రోత్సాహమివ్వబడును**

## అర్హతలు

- రక్షణానుభవము
- సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ
- దేవుని వాక్యమును నేర్చుకోవాలనే ఆసక్తి
- 18సం॥ల పైన వయస్సు గలవారు

**అప్లికేషన్లు మాకు చేరవలసిన ఆఖరు తేది జూన్ 4, 2011**

ఆసక్తి గల వారు వెంటనే స్పందించి, మమ్మును సంప్రదించి సీటు రిజర్వు చేసుకొనగలరు

**Director,**
**K. Nireekshana Kumar,**
**Maranatha Veda Patasala,**
**Raghavendra Nagar, Kukatpally,**
**Hyderabad 500072.**
**Ph. 98497 46464, 97041 65837**
**nireekshan@hotmail.com.**

డీన్,
మరనాత వేద పాఠశాల,
రాఘవేంద్రనగర్, కూకట్‌పల్లి,
హైదరాబాదు 500072.
ఫోన్స్: 92922 07825, 97041 65837
muraliswamy@hotmail.com

# CHRIST - క్రీస్తు

## Who is Christ?

C - Creator
H - Healer
R - Redeemer
I - Immortal
S - Soverign
T - Trustworthy

## What Christ did for us?

C - Crucified
H - Humiliated
R - Railed
I - Insulted
S - Suffered
T - Tortured

## What Christ should be to us?

C - Crown
H - Head
R - Revelation of God
I - Inheritance
S - Sanctuary
T - Tower of Salvation

## How we should be towards Christ?

C - Committed
H - Holy
R - Reliable
I - Instercessors
S - Soldiers
T - Testimonies

## క్రీస్తు ఎవరు?

సృష్టికర్త
స్వస్థపరచువాడు
విమోచకుడు
అనంతుడు (మరణము లేనివాడు)
సార్వభౌమాధికారి
నమ్మదగినవాడు

## క్రీస్తు మనకొరకు ఏమి చేశారు?

సిలువ వేయబడ్డాడు
దీనునిగా చేయబడ్డాడు
దూషించబడ్డాడు
అవమానింపబడ్డాడు
బాధననుభవించాడు
హింసననుభవించాడు

## క్రీస్తు మనకు ఏమై యుండాలి?

కిరీటముగా ఉండాలి
శిరస్సుగా ఉండాలి
దేవుని ప్రత్యక్షతయై యుండాలి
దేవుని స్వాస్థ్యమై యుండాలి
పరిశుద్ధ స్థలముగా ఉండాలి
రక్షణ శృంగమై యుండాలి

## క్రీస్తు పట్ల మనం ఎలా ఉండాలి?

అంకితభావం కలిగియుండాలి
పరిశుద్ధులముగా ఉండాలి
నమ్మదగిన వారముగా ఉండాలి
విజ్ఞాపనకర్తలుగా ఉండాలి
సైనికులుగా ఉండాలి
సాక్ష్యములుగా ఉండాలి

**- Pastor G. Devadanam**

# ఆంధ్రప్రదేశ్ బైబిల్ కాలేజి

( ఎ థియాలాజికల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్)
(ఎన్ అఫిలియేటెడ్ మెంబర్ ఆఫ్ ఆసియా థియాలాజికల్ అసోసియేషన్ - ఆటా)

## సమర్పణాపరులైన యవతీ యవకులకు సాటిలేని అవకాశం!

"వారు వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?" రోమా 10:14

**దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించి, జన్మ కర్మ పాపాలతో బంధితులైయున్న సమస్త మానవులకు తన కుమారుడైన యేసుక్రీస్తు మరణ పునరుత్థానాల ద్వారా రక్షణ మార్గాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సువార్తను ప్రజలు విని, గ్రహించి, అంగీకరించాలంటే ఆ సువార్తను గురించి చెప్పేవాళ్ళు ఉండాలి గదా! ఇందుకోసం దేవుడు మనుష్యులనే ఉపయోగించుకోవడానికి ఎంచుకొని, సమర్పణాపరులైన స్త్రీ పురుషులను పిలుస్తున్నాడు. దైవసేవార్థమైన ఈ పిలుపును పొంది, దానిని నెరవేర్చడానికి యవనదశకంటే మించిన దశ ఏముంటుంది? తన తరపున నమ్మకంగా పనిచేసేవారిని దేవుడెన్నడూ నిరాశపర్చడు; వారికి ఏ మేలూ కొదవచేయుడు. దైవసేవ చేయాలనే ఆశ, ఆయన పిలిచాడనే నిశ్చయత, ఆయన పనిపట్ల సమర్పణగల యవతీయవకులను తర్ఫీదు చేయాలనే దర్శనంతో, భారంతో ఆంధ్రప్రదేశ్ బైబిల్ కాలేజ్ 1989లో స్థాపించబడింది.**

ప్రత్యేకతలు :

- దాదాపు వందేళ్ళ వయస్సున్న అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంస్కృతీ, సంప్రదాయం
- దశాబ్దాల సేవానుభవం, సామర్థ్యం, విద్యార్హతలున్న ఉపాధ్యాయ బృందం
- వేద విద్యాభ్యాసానికి సానుకూలమైన ప్రశాంత వాతావరణం, సదుపాయాలు గల సువిశాల ప్రాంగణం
- సుమారు ఆరువేల పుస్తకాలు, పత్రికలు గల చక్కని గ్రంథాలయం
- క్లాస్ రూం తర్ఫీదుతో పాటు తప్పని సరియైన పూర్తికాలపు ప్రాక్టికల్ పరిచర్యావకాశం
- భార్యా భర్తలకు, స్త్రీలకు ప్రత్యేక వసతి సౌకర్యాలు

| కోర్సుపేరు | మీడియం | కాలపరిమితి | విద్యార్హతలు |
|---|---|---|---|
| B.Th. | English | 3 Years | Intermediate/ PUC Pass |
| G.Th. | తెలుగు | 2+1 సం॥ | 10th క్లాస్ పాస్ |
| C.Th. | తెలుగు | 1 సం॥ | 10th ఫెయిల్, 10thలోపు |

**మారు మనస్సు అనుభవం కలిగి, సంఘానికి క్రమంగా హాజరౌతూ, దేవుని పిలుపు కలిగి 18 సం॥ల వయస్సు నిండిన ఎవరైనా చేరడానికి అర్హులే. ఆసక్తిగలవారు దరఖాస్తు కొరకు మీ చిరునామాతో పాటు రూ. 100/- ఈ క్రింది అడ్రస్‌కు మనియార్డర్ చేయండి.**

## ఎ.పి. బైబిల్ కాలేజి

**మియాపూర్ (పోస్టు), హైదరాబాద్ - 500 049. ఫోన్ : 9701534091**

E-mail: apbc@rediffmail.com - Visit our website: www.apdsiag.org

# FAITH BAPTIST BIBLE COLLEGE

**Peechinamughal Road, P.O. Iringole - 683 548, Ernakulam Dist., Kerala.**

*Phone:* 0484 - 2525994 Cell: 09387488280 *e-mail:* faithbaptist@sify.com

Visit our website: www.fbbcindia.org

*(Accredited by Association of Baptist Bible Colleges & Seminaries in India)*

Invites applications from believers for the following theological training:

| COURSE | DURATION | QUALIFICATION |
|---|---|---|
| Diploma in Theology (Dip.Th.) | 2 yrs | SSLC Pass |
| Bachelor of Theology (B.Th.) | 3-4 years | 3 yr for +2 or 12th / 4 yr for SSLC |
| Bachelor of Religious Education (B.R.E) | 3-4 years | 3 yr for +2 or 12th / 4 yr for SSLC |
| Bachelor of Ministry (B.Min.) | 3-4 years | 3 yr for +2 or 12th / 4 yr for SSLC |
| Master of Divinity (M.Div.) | 2-3 years | B.Th. with B Grade, B.A. or equivalent |
| Master of Religious Education (M.R.E) | 2 years | B.R.E., B.A. or equivalent |
| Master of Ministry (M.Min.) | 2 years | B.Th., B.R.E., B.A. or equivalent |
| Master of Theology (M.Th.) | 1-2 years with M.Div., | 3-4 years with B.Th. or B.A. |
| Doctor of Ministry (D,Min.) | You may write for details | |

*New students must arrive by June 1st*

- Six-story building: hostel for men, women
- Large library with 110 Journals, etc.
- Qualified teaching staff
- Excellent spiritual atmosphere
- Computers, Bible softwares, Internet facilities available for students

Scholarships available to the deserving students

You may download the application forms from the website or send Rs. 30/- by M.O. to:

*Dean, Faith Baptist Bible College, Peechinamughal Road,*
*P.O. Iringole - 683 548, Ernakulam Dist., Kerala*


## మంచి గ్రంథాల పరిచయం




# ప్రవచనముల నెరవేర్పు

దేవుని ఆత్మనడిపింపుతో శ్రీమతి లిల్లీ భాస్కర రావు గారి కలం నుండి జాలువారిన మరో ఆణిముత్యం, "ప్రవచనముల నెరవేర్పు". గతంలో 'వధింపబడిన దేవుని గొర్రెపిల్ల' 'సంఘములో స్త్రీలు మాట్లడ వచ్చునా?' అనే పుస్తకాలను రచించారు. ఇది మూడవది. ఈ పుస్తకంలో పాత నిబంధన ప్రవక్తల నుండి క్రొత్త నిబంధన ప్రవక్తల వరకు ప్రవచించిన ప్రవచనాలు - వాటి నెరవేర్పు యింకా నెరవేరవలసిన ప్రవచానాలు, అంత మాత్రమే కాకుండా కలలు - వాటి భావాలు, దర్శనములు - వాటి నెరవేర్పు ఎంతో వివరంగా రచించారు. ఈ గ్రంథం చదువుతున్నప్పడు సర్వజ్ఞుడైన దేవుని ఆంతర్యాన్ని సరైన రీతిలో అవగాహన చేసుకొని, విశ్వాస జీవితాన్ని మలచుకోడానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఈ గ్రంథపఠన ద్వారా దేవుని రాకడకు మనల్ని మనం ఏ విధంగా సిద్ధపర్చుకోవాలో విశదమౌతుంది. విశ్వాసులకు, దైవ సేవకులకు, సత్యాన్వేషకులకు ఎంతో ఆశీర్వాదకరమైన గ్రంథం. వెంటనే మీ కాపీని తెప్పించుకోండి కాపీలు పరిమితం. బుక్‌స్టాల్స్ వారికి ప్రత్యేక తగ్గింపు కలదు.


**శ్రీమతి ఎన్.లిల్లీ భాస్కర్ గారు**

**10-53-296, గ్రేస్ ల్యాండ్, ఎల్.ఐ.జి 23, నెహ్రూనగర్ కాలనీ, విశాఖపట్నం - 530 002**

**ఫోన్: 0891-2566958, మొబైల్ - 9290998200**

## బాల స్పందన



పాస్టర్ పి.సురేశ్‌బాబు

# పోషకుడు

చిట్టి చెల్లెళ్ళు, చిన్నారి తమ్ముళ్ళు బాగున్నారా! బాలస్పందన కథలు మీరు చాలా ఇష్టంగా చదువుతున్నారని, అవి మీకు ఎంతో ఉపయోగపడుతున్నాయని నమ్ముతూ దేవుని స్తుతిస్తున్నాము. పిల్లలూ మీరంతా రోజు భోజనం చేసేటప్పుడు దేవునికి కృతజ్ఞతలు చెబుతూ ప్రార్థిస్తున్నారా? ప్రతి ఒక్కరూ ఆహారం తినేటప్పుడు ఆ ఆహారం దేవుడు మనకు ఇచ్చినందుకు దేవుని స్తుతించాలి. మరి మీకోసం ఇప్పుడు మరో కథ. చాలా మంచి కథ.

పిల్లలూ యేసయ్య ఒకసారి ఏమన్నాడంటే "ఆకాశపక్షులను చూడండి, అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు." (మత్తయి 6:26)

ఒకరోజు తెల్లవారుజామున ఇంకా చీకటిగా ఉండగానే కొన్ని పక్షులు దేవుని అడుగుతున్నాయి. ఏమనంటే "ఈ రోజు ఆహారం ఎక్కడ సమకూర్చుకోవాలి, ఎటు వెళ్ళాలి." అని అడిగాయి. అందుకు దేవుడు "ఈ రోజు మీకు వేటగాడే ఆహారాన్ని తీసుకువస్తాడు, మీకు ఆహారాన్ని పెడతాడని" చెప్పాడట. పక్షులు ఆశ్చర్యపోయాయి. అయినా అది దేవుని మాట కాబట్టి మారు మట్లాడలేదు. ఎందుకంటే ఇంతకుముందు ఎప్పుడూ దేవుడు మాట తప్పలేదు, పోషించకుండా ఉండలేదు కాబట్టి.

అప్పుడప్పుడే తెల్లగ తెలవారుతుంది. వేటగాడు వేటకై బయలుదేరాడు. తన దగ్గర ఉన్న వడిసె తీసుకున్నాడు. వడిసెలో పెట్టి కొట్టడానికి రాళ్ళు ఉన్న ఒక డబ్బా తీసుకున్నాడు. ఈ రోజు బోలెడన్ని పక్షుల్ను కొట్టాలని ఆశతో బయలుదేరాడు. ఊరి బయట ఉన్న తోటల్లోనికి వచ్చాడు. ఒక పోదలోకి వెళ్ళి ఎవరికి కనబడకుండా ముఖ్యంగా పక్షులకు కనబడకుండా దాక్కున్నాడు. పొదలో చీకటిగా ఉంది. బయటకు చూస్తున్నాడు. ఎక్కడైన పక్షి వాలితే దానిని కొట్టడానికి డబ్బాలో ఒక రాయి తీసి క్యాట్‌బాల్‌లో పెట్టి సిద్ధంగా ఉన్నాడు.

కొద్దిసేపటికి ఒక పక్షి వచ్చి కొద్దిదూరంలోనే ఉన్న ఒక చెట్టుమీద వాలింది. వేటగాడు ఆలస్యం చేయకుండా, శబ్ధం రాకుండా నిదానంగా ఆ పక్షి వైపు గురి చూసి వడిసెను సందించాడు. వడిసెలో ఉన్న రాయి స్పీడుగా వెళ్ళి పక్షిని తాకింది. వేటగాడు ఇంకేముంది పక్షి కిందపడిపోతుంది అనుకున్నాడు. కాని పక్షి వెంటనే పైకి ఎగిరి పోయింది. ఎగిరిపోయిన పక్షి మరలా తిరిగి క్రిందకు దిగి నేలమీద వాలి ఏదో అక్కడ ఏరుకుంటూ తింటుంది. వేటగాడు చాలా



ఆశ్చర్యపోయాడు. తను కొట్టిన దెబ్బ ఆ పక్షికి ఎందుకని తగలలేదో అర్థం కాలేదు, ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే పక్షి ప్రమాదాన్ని చూసికూడా ఆ ప్రాంతం విడిచి పారిపోకుండా అక్కడ క్రిందకు వచ్చి వాలింది. సరే ఏది ఏమైనా మరోసారి ఆ పక్షిమీద దెబ్బ కొట్టడానికి సిద్ధమయ్యాడు. గురి చూసి కొట్టాడు. పక్షికి తగిలినట్టుగా లేదు. ఆ పక్షి కదలటం లేదు. మూడోసారి రాయి పెట్టి కొట్టడానికి చూసేసరికి వేటగాడికి కొంత ఆశ్చర్యం, కొంత ఆనందం కలిగాయి. ఎందుకంటే అక్కడ ఇప్పుడు ఒకటికాదు రెండు పక్షులున్నాయి. వేటగాడు మళ్ళీ కొట్టాడు. ఏ పక్షికి తగిలినట్టుగా లేదు. ఇలా కొద్దిసేపటికి పక్షులు రెండు కాస్తా నాలుగైనాయి. వేటగాడు మరింత ఉత్సాహంతో వాటిని కొడుతున్నాడు. కాని ఒక్క రాయి కూడా వాటికి తగలటం లేదు. చాలాసేపు గడిచేసరికి పక్షులు నాలుగు ఎనిమిది, ఎనిమిది పదహారు ఇలా పక్షులు పెరిగిపోతున్నాయి. వేటగాడు అన్ని పక్షులను చూసి ఏదో ఒకటి పడకపోతుందా అంటూ వేగంగా కొడుతూనే ఉన్నాడు. మరో రాయి తీసాడు డబ్బాలోనుండి అదే చివరిది. డబ్బాలో రాళ్ళన్ని అయిపోయాయి. పక్షులు గుంపు ఎక్కువైపోయింది. వేటగాడికి అంతా అయోమయంగా ఉంది. రాయి తగిలినట్టే కనబడుతుంది కాని ఒక పక్షి పడిపోవడంలేదు, పారిపోవడంలేదు. తన చేతిలో మిగిలి ఉన్న చివరి రాయిని తీసుకొని ఇది కనుక తగలకపోతే ఇక నిరాశతో ఇంటికి వెళ్ళవలసిందే అని అనుకుంటూ ఈ రాయిని కొంచెం దగ్గరకు వెళ్ళి పక్షులను కొడదామని శబ్దం రాకుండా నిదానంగా ఆ పొదలోనుండి బయటకు వచ్చాడు. అంతే పక్షులు ఒక్క ఉదుటున మొత్తం ఎగిరిపోవడం మొదలు పెట్టాయి. "అయ్యో" అంటూ త్వరగా అవి ఎగిరిపోకముందే వాటిలో ఒకదానినైనా కొట్టాలి అనుకుంటూ వేటగాడు తన చేతిలో రాయిని క్యాట్‌బాల్‌లో పెడుతూ ఉండగా చూసి విస్తుపోయాడు. తన చేతిలో రాయికి బదులుగా వేరుశనగ గింజ ఉంది. ఇప్పటిదాకా చీకటిలో ఉండి తను పక్షులను కొట్టిన రాళ్ళన్ని వేరుశనగలు. తను ఇంటిలోనుండి వస్తూ రాళ్ళ డబ్బా అనుకొని పొరబాటున వేరుశనగలు డబ్బా తీసుకువచ్చాడు. మొత్తం అన్ని అయిపోయాయి. తల పట్టుకొని వేటగాడు లబోదిబోమన్నాడు. పక్షులు సమృద్ధిగా తిని దేవుని స్తుతించుకుంటూ ఎగిరిపోయాయి.

రాజైన దావీదు 23వ కీర్తనలో ఏమని పాడుతున్నాడో చూడండి. "నా శత్రువుల యెదుట నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు" నిజమే కదా! దేవుడు మనకు ఆహారాన్ని ఎంత ఆశ్చర్యంగా ప్రతిరోజు ఇస్తున్నాడో. అందుకే ప్రతిరోజు మనం ఆహారాన్ని తినేటప్పుడు తప్పకుండా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి.

## పరీక్షలు రాసేవారి కోసం ప్రత్యేక ప్రార్థనలు.

*మార్చి నెల వచ్చిందంటే పిల్లల పరీక్షలకోసం సిద్ధ పడటం, హడావిడి అంతాఇంతా కాదు. ముఖ్యంగా పదో తరగతి చదివే పిల్లలున్నారంటే వారితో పాటే తల్లిదండ్రులు కూడా ఎంతో టెన్షన్ పడుతూ ఉంటారు, కారణం - తమ కుమారుడో, కుమార్తో మొట్టమొదటి సారి ఓ టఫ్ ఎగ్జామ్స్‌ను ఎదుర్కోబోతున్నారు. వీరందరి కోసం మనం ప్రత్యేకంగా ప్రార్థన చేతాం! మీకేదైనా సబ్జెక్టులో అనుమానమున్నా, అర్థం కాకపోయినా ఆ వివరాలన్నీ ఈ రోజే మాకు రాయండి. మీ కోసం ప్రత్యేకంగా ప్రార్థన చేస్తాము.*

*ప్రతిసారి విద్యార్థులకు నేను తెలియజేస్తుంటాను. యాకోబు 1.5, యిర్మీయా 33.3 మీరు కంఠతా చేయవలసిన దేవుని వాక్య బాగాలు. గుర్తుంచుకోండి, మేము మీ కోసం ప్రార్థన చేస్తున్నాము. మీరు పరీక్షలు రాసే సమయంలో, మీ పరీక్ష హాల్‌లో మీతో, మీ చుట్టూ ప్రభువు సన్నిధి, ఆయన పరిశుద్ధ దేవదూతల సమూహం వుంటుంది. భయపడకండి, ఆదుర్థాపడకండి. దైవాశీస్సులు.*



# కాలేబు

# సొలోమోను

సంఖ్యాకాండం 14.24 ప్రకారం కాలేబు దేవుణ్ని **పూర్ణ హృదయంతో** వెంబడించాడని సాక్ష్యం. మా పాఠకులయిన సీనియర్ సిటిజన్స్ ఈ విషయాన్ని బహు జాగ్రత్తగా ధ్యానించాలని మనవి. పెద్దవాళ్లం అయిపోయాం! మాకే శోధనలు ఉండవు అనుకోవటానికి వీల్లేదు! పెద్ద వయసులో ఉన్న సొలోమోనును గురించి వాక్యంలోని మాట హెచ్చరిక. 1 రాజులు 11. 6 – సొలోమోను తన వృద్ధాప్యంలో **'యధార్థ హృదయంతో యెహోవాను అనుసరించలేదు'** అంతే కాదు 3వ. – **తన భార్యలు తన హృదయమును అన్య దేవతలను పూజించేట్టు తిప్పివేశారు.** కొందరు వ్యక్తులు ద్వారా ఇలాంటి శోధన వచ్చే ప్రమాదం లేకపోలేదు. జీవితకాలమంతా ప్రకటించిన విశ్వాస విషయంలో చాలామంది రాజీపడుతూ ఉంటారు. సొలోమోను అన్య దేవతలను పూజించాడు. వయో వృద్ధుల జీవితాల్లో దేవునికంటే దేనిని ఎక్కువగా ప్రేమించినా ప్రమాదమే!

కాలేబు, 40 సం॥రాల వయస్సులో ఎలాంటి దృఢ నిర్ణయమో 85 సం॥రాల వయస్సులో కూడా అదే నిర్ణయం. యెహోషువ 14.11లో **'మోషే నన్ను పంపినపుడు నాకెంత బలమో నేడు కూడా నాకు అంతే బలమున్నది. యుద్ధం చేయటానికి గాని, రాకపోకలకు గాని నాకు ఇదివరకులాగే బలము ఉంది.'**

85 సం॥రాల వయసులో కాలేబు హెబ్రోను కొండను కోరుకున్నాడు. దైవజనుడైన యెహోషువ కాలేబును ఆశీర్వదించి హెబ్రోనును స్వాస్థంగా ఇచ్చాడు. యెహోవాను పూర్ణహృదయంతో అనుసరించాడు గనుక హెబ్రోను కాలేబుకు స్వాస్థంగా ఇవ్వబడింది.

గమనించారా! మేము వయసులో ఉండగా అది చేశాము, ఇది చేశాము గతకాలపు గొప్పలు చెబుతూ ఉంటారు. జీవిత చరమాంకంలో కూడా 'ప్రభువులో ఎదగటం' జీవితంలో ధన్యత. నీ ఆధ్యాత్మిక శక్తిని, బలాన్ని నిలుపుకోవాలి. జారిపోయేవారుగా ఉండ కూడదు. వయో వృద్ధాప్యంలో కూడా అన్ని విషయాల్లో పూర్ణ హృదయంతో ప్రభువును వెంబడించాలి. విశ్వాసంలో నిత్యమూ అభివృద్ధి చెందాలి.

హెబ్రోను అంటే మరణం అనే అర్థం కూడా ఉన్నది. కాలేబు అంటే 'పరాక్రమశాలి', ఎందాకైనా ప్రభువును వెంబడించే విశ్వాసికి సాదృశ్యం. కాలేబు వేగుచూచేవారితో కలిసి యొర్దానును దాటాడు. పరిశుద్ధాత్ముడు తనను హెబ్రోనుకు నడిపించాడు. హెబ్రోను పర్వతాన్ని అధిరోహిస్తుండగా అతని ఆత్మ అమితమైన విశ్వాసం ఆవరించింది. గమనించాలి, అబ్రాహాము శారాలను ఇక్కడే పాతిపెట్టారు, అలాగే ఇస్సాకు, యాకోబులు కూడా. చాలా సం॥రాల తరువాత ఇక్కడ నుండే దావీదు మహారాజు సామ్రాజ్యం నెలకొల్పబడింది. ఆ ఉన్నత స్థలాన్ని కాలేబు బహుమానంగా పొందాడు, ఆ స్థలం చూచిన నాటినుండి దానిని స్వాస్థంగా కావాలని ఆశించాడు. ప్రియ పాఠకులారా మీరు ఎలాంటి స్వాస్థం పరలోకంలో కావాలని కోరుకుంటున్నారు.

యొర్దానును దాటే సమయంలో 'మరణం' (హెబ్రోను) అంటే 'పాప క్షమాపణ' అనుభవంతో సరిపెట్టుకోలేదు కాని దేవుని ప్రజలతో – యేసు క్రీస్తు మరణ, భూస్థాపన, పునరుత్థానాలలో అనుభవం ఉన్న విశ్వాసుల సమూహంతో 'హెబ్రోను' అనుభవాన్నే కోరుకున్నాడు. హెబ్రోనులోనే అబ్రాహాము తన కుమారుణ్ని బలిపీఠం మీద అర్పించింది. అక్కడే కాలేబు కుటుంబం నివసించేది. సజీవయాగంగా బలిపీఠం దగ్గరే వారి స్థిర నివాసం!

సంపూర్ణంగా ప్రభువును వెంబడించే కాలేబు – దేవుని కోసం రోషం కలిగి మండుతున్న తీవ్ర ఆశతో ప్రభువును వెంబడించటానికి కారణమయ్యాడు. దాదాపు రెండున్నర గోత్రాలు లోకం కోసం, విగ్రహారాధన వైపు ఆకర్షించబడి తిరిగిపోయారు. అయితే కాలేబు కుటుంబం మాత్రం దేవునిలో బలంగా ఎదిగి ఆశీర్వదించబడింది.

మా ప్రియ పాఠకులైన సీనియర్ సిటిజన్స్ కాలేబువలె ఆశీర్వదించబడాలని మీ కోసం భారంతో ప్రార్థిస్తున్నాము.

# సొలొమోను - షేబ

**(ఆధ్యాత్మిక నవల)**

**- ఆచార్య ఆరార్కే**

***జరిగిన కథ*** – లహోరయిరోయి అనే కుగ్రామం మీదకి దోపిడి ముఠా పడతారు. సొలొమోను, అదోనీయా తమ దగ్గర ఉన్న ముప్పైమందితో వారిని ఎదుర్కోవడానాకి వెళ్ళి అద్భుతమైన యుద్ధప్రావీణ్యతను కనుపరచి కొంతమందిని చంపి కొంతమందిని ఖైదీలుగా పట్టుకుంటారు. మిగిలినవారు పారిపోతారు. గాయపడిన దోపిడీ ముఠా నాయకుడితో సొలొమోను మాట్లాడి అతను షేబదేశపు రాణి అన్న అని తెలుసుకుంటాడు. ఎందుకు ఇలా దోపిడీకి వచ్చాడో సొలొమోనుకు చెబుతాడు! ఇక చదవండి.

*(గత సంచిక తరువాయి)*

ఆ యిద్దరిలో హదదు పారిపోయి ఈజిప్టులో ఫరో దగ్గర చేరాడట. హదదు మీమీద పగబట్టి ఉన్నాడు. అతడు ఈ దోపిడీ ముఠాను పురికొల్పాడు. వారితో వచ్చి, ఇశ్రాయేలు యుద్ధ విధానం చూద్దామని సరదాగా వచ్చాము. మా సోదరి మొదట ఒప్పుకోలేదు గాని తరువాత సరే వెళ్ళి రమ్మని పంపింది."

సొలొమోను ఆసక్తిగా వింటూ "అయితే షేబరాణి మంచి తెలివైందేనే" అన్నాడు.

"అవునండి. మా సోదరి అపారమైన జ్ఞానం కలది."

"ఆమె వయసెంత?" ఆసక్తిగా సొలొమోను అడిగాడు.

"ఆమె అందాల రాశి, అపురూప సౌందర్యవతి. మా దేశంలో రాణి పరిపాలన చేస్తుంది. సామిస్ అనే సూర్య దేవత పేరిట పరిపాలిస్తుంది. పోయిన సంవవత్సరమే నా సోదరి సింహాసన మెక్కింది."

ఆమెను ఒక సారి చూడాలనిపించింది సొలొమోనుకు.

"నేస్తం నాతో యెరుషలేముకు రా? రాచ మర్యాదలతో నిన్ను చూస్తాను. నిన్ను తిరిగి మీ సోదరి దగ్గరికి రాజ లాంఛనలతో పంపిస్తాను."

"చాలా కృతజ్ఞుడ్ని. ఇశ్రాయేలీయులను గురించిన నా అపోహలు తొలగి పోయాయి, మీ ద్రాక్షారసం చాలా రుచ్యమైంది! సరే అలాగే వస్తాను" అన్నాడు.

అవతల అదోనియా గాయ పడ్డ వారిని పరామర్శిస్తున్నాడు, యావేలు అతనితో ఉన్నాడు. అద్రియేలు అనే యువకుడు కూడా వున్నాడు.

"ఇరవై మంది శత్రువులు హతమయ్యారు. ఒక షేబీయుడు ప్రాణాలు కోల్పోయాడు. మన వాళ్ళు ఏడుగురు చనిపోయారు, ఎనిమిదిమందికి గాయాలయ్యాయి." అని అద్రియేలు వివరించి చెప్పాడు.

"తమ్ముడూ, వీరికి చికిత్స చేయడమెలా? వైద్యులెవరూ మనకు అందుబాటులో లేరా?"

"వీరిని డోలీలలో మోసుకొని వెళ్ళాలి. బెయెర్షెబాలో వైద్యుడున్నాడు. ఒంటెల్ను లహరోయి గ్రామస్తులకు విడిచి పెడదాము" సొలొమోను సలహా.



"మరి ఈ షేబీయుడి మాటేమిటి, ఇతడి అనుచరులనేమి చేద్దాము"

సొలొమోను లేస్తూ "అతడితో మనకిప్పుడు సమాధానం కుదిరింది. మహారాణి కుమారుడు, రాణి గారి సోదరుడు, అతడిప్పుడు మన అతిథి. తెలుసా?"

షేబా దేశంతో విరోధం ఎందుకు పెట్టుకోవాలి? శాంతి, సఖ్యం అందరితో పెంపొందించుకోవాలి.'' అన్నాడు సొలొమోను.

"తమ్ముడూ జాగ్రత్త ! ఓ కంట కనిపెట్టి ఉండాలి.'' అన్నాడు అదోనియా.

సరే ఏర్పాట్లన్నీ త్వర త్వరగా జరిగి పోయాయి. రోగులను మోసుకెళ్ళే డోలీలు – అందరూ బెయెర్షబా వైపు పయన మయ్యారు. దారిలో గాయపడిన వాడొకడు చనిపోయాడు. అతడిని అక్కడే పాతేశారు. రెండో రోజు ప్రొద్దున్నే యెరుషలేము నుంచి వార్తావహుడొచ్చాడు. అతడు తిన్నగా వచ్చి అదోనియా – సొలొమోనుల ముందు సాష్టాంగ పడ్డాడు.

"యువరాజులకు నమస్కారం. తమరు దయచేసి వెంటనే యెరుషలేముకు వచ్చేయాలి. మహారాజు గారు చివరి ఘడియల్లో వున్నారు."

అన్నదమ్ములిద్దరూ ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు. వారి చూపులు పరస్పరం ఏవేవో మాట్లాడుకున్నాయి. సొలొమోను వార్తావహుడిని చెయ్యి పట్టుకుని పైకి లేపాడు.

"లే, వెళ్ళి భోంచేసి, నిద్రపో. ఎప్పుడు తిన్నావో యేమో! హైరానా పడి వచ్చావు. మేము వెంటనే బయలుదేరి రాజధానికి వెడతాం.'' అన్నాడు సొలొమోను.

ఆరోజు రాజ సౌధంలో ఏమీ అలికిడి లేదు. అంతా గుస గుసలు చెవుల్లో చెప్పుకుంటున్నారు. మెల్లిగా అడుగులో అడుగు లేసుకుంటూ సేవకులు ఆత్రంగా అటూ ఇటూ తిరుగుతున్నారు. రాజుగారు భోంచేస్తూ అకస్మాత్తుగా కుప్పకూలిపోయి పడ్డాడు. ఆయనను పడక మీదికి మోసుకు వెళ్ళారు. మూడు రోజుల నుంచి ఆయన కదలకుండా పడుకొని ఉన్నాడు. ఉండి ఉండి తల మాత్రం కొంచెం కదిలిస్తున్నాడు. కుడి చెయ్యి కొంచెం ఎత్తు తున్నాడు.

సెరూయా కుమారుడు యోవాబు కిటికీ ప్రక్కగా కూచొని, బయటికి రాజోద్యానం వైపు యదాలాపంగా చూస్తున్నాడు. యోవాబు సేనాపతి ప్రముఖ రాజోద్యోగి. అతని చేతిలో అధికార సూచకమైన ఆయుధం ఉంది. దాన్ని అటూ యిటూ ఊపుతూ ఆందోళన వ్యక్తం చేసే చూపులు నిగుడ్చి సాలోచనగా చూస్తున్నాడు.

అతడు మధ్య వయస్కుడు. స్ఫురద్రూపి. శరీర దారుఢ్యం గలిగిన వాడు. ఓసారి గుంటలో పడివున్న సింహాన్ని ఓ చిన్న కర్రతో పోరాడి చంపిన పరాక్రమశాలి. ఎన్నో యుద్ధాలు చేసి ముక్కాకలు తీరిన యోధుడు విశాలమైన ఫాలం. రాజుగారి అనారోగ్య స్థితికి ఎంతగానో కంగారు పడిపోతున్నాడు.

"రాజుగారి బాధ నేను చూడలేను. ఆ యాతన నేను భరించగలిగి ఉంటే ఎంత బాగుండు. యుద్ధాలలో రాజు పక్షాన ఎన్నో దెబ్బలు తిన్నాను. ఆయన రోగ బాధ యెహోవా దేవుడు నా మీద వేస్తే బాగుండుననిపిస్తోంది." ప్రక్కనే ఉన్న మంత్రితో గుస గుస లాడాడు యోవాబు.

ఆ మంత్రి కింహాము. బర్జిల్లాయి కుమారుడు. తన తెల్లటి గడ్డాన్ని సవరించుకుంటూ – "ష్... బిగ్గరగా మాట్లాడకు" అంటూ సైగ చేశాడు కింహాము.

"యోవాబూ, బాధ అనేది ఎవరికి వారే అనుభవించాలి. ఒకరు మరొహరి బాధనెలా భరించ గలరు?" అంటూ ప్రశాంత వేదాంత భావనను వెలిబుచ్చాడు మంత్రి వర్యుడు. యోవాబు తటాలున లేచి నిలిచాడు కింహాముకు దగ్గిరగా జరిగి వచ్చాడు. "మంత్రివర్యా, ఏమిటి మీరనేది? మహారాజు బ్రతికి ఉన్నారా?'' ప్రశ్నార్థకంగా ముఖం పెట్టాడు యోవాబు.

"ఎందుకిలా సందేహ పడతావు?" ప్రక్కగా తొలగాడు కింహాము.

యోవాబుకు కింహాము మాటల మీద నమ్మకం తక్కువ. బర్జిల్లయి కొడుకు వుట్టి వేషధారి. పొగడ్తల రాయుడు. ఏ ఎండ కాగొడుగు పట్టే వదరుబోతు. " ఛీ కుక్కా" అనుకున్నాడు మనసులో.

కింహాము మనసులో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి. యోవాబు వుట్టి పనికి మాలిన వాడు. అమాశాను కల్ల బొల్లి మాటలు చెబుతూ, ఎలా పొడిచి చంపాడు? అబ్నాలోమును రాజు కోర్కెకు భిన్నంగా చంపేశాడే! ఈ

రోజున కూడా అదోనియాకు మద్ధతు యిస్తున్నాడు. వీడి కుటిల రాజకీయా లెవరికి తెలియవు? అనుకుంటున్నాడు కింహాము.

వీరి ఆలోచనలకు అంతరాయం కలిగినట్లు బెనయా వచ్చి మందహాసంతో యోవాబును పలకరించాడు.

"ఏమిటి కింహాము ముఖం అలా వుంది? నువ్వేమైనా అన్నావా? ఏమిటి?" బెనయా కుతూహలంగా అడిగాడు.

"ఆ వీడి తాహతెంత, వీడెంత? ఉరికే కూచొని రాజుకు అడ్డమైన సలహాలు చెప్పటం కాదు. వచ్చి యుద్ధరంగంలో క్షణం నిలువమను తెలుస్తుంది" అన్నాడు యోవాబు అక్కసుగా.

"అది సరే – కింహాము ఈ మధ్య అంటున్నాడు నీవు అదోనియాను రాబోయే రాజును చేద్దామనుకుంటున్నావని"

"అర్థంలేని పేలాపన. మహారాజు గారే స్వయంగా చెప్పాలి. తన తదనంతరం ఎవరు రాజు కావాలో!"

"యోవాబూ! నీ వంటున్నది నిజమా"

"అవును బెనయా – నా మాట నమ్ము. నేను యువరాజుల మధ్య పోటీ పెట్టేటంత అవివేకిని కాను. అబ్షాలోమును నేను చంపానంటే, అతడి తిరుగుబాటును బట్టి అలా చేయవలసి వచ్చింది."

యోవాబు ముఖం వికసించింది. "యోవాబూ – ఇశ్రాయేలులో స్పర్ధలు యెహోవాకు మహిమ చేకూర్చవు. శాంతి సమాధానాలు దేవుని చిత్తం. మన ఆశయం కూడా" ఇంతలో ముఖ ద్వారం బార్లగా తెరచుకుంది. యోవాబు విస్తుపోయాడు. "మహారాణి బత్షెబ యిద్దరు రాకుమారులను వెంటబెట్టుకొని వచ్చేస్తుంది."

నిజమే సొలొమోను, అదోనియా రానే వచ్చారు. మహారాణి బెత్షెబ లేత నీలిరంగు దుస్తుల్లో మేలి ముసుగులో వుంది. రాకుమారులిద్దరూ క్రొత్త దుస్తుల్లో మిసమిసలాడే యవ్వనంలో వున్నారు.

అందరూ ఎక్కడివారు అక్కడే తలలు వంచి రాణికి అభివాదనం చేశారు. హుందాగా ఆమె బెనయా, యోవాబుల వైపు సూటిగా చూచింది. వెంటనే చక చకా మెట్లెక్కి పైకి వెడుతోంది.

**దావీదు మహారాజు రెండు దిండ్ల మధ్య పండుకొని వున్నాడు. ఓ అమ్మాయి ప్రక్కనే కూచొని, ఆయన చేతులు తన చేతుల్తో రాస్తోంది. దావీదు మహారాజు చెయ్యి ఎత్త బోయాడు.** చెయ్యి లేవటం లేదు. విషణ్ణ వదనంతో "ఫిలిష్తియ వాళ్ళను హతమార్చిన చెయ్యి ఏదీ? యిదేనా?'' తనలో తాను గొణుక్కొన్నాడు.

*(మిగతా వచ్చే సంచికలో)*

## సర్క్యులేషన్

స్పందన ఆఫీసులో అడ్రసుల సాఫ్ట్‌వేర్ ఏర్పడిన సమస్యల వలన చాలామంది పాఠకులకు అసౌకర్యం కలిగింది – మీరు పంపిన చందాలకు ఉత్తరాలు వెంటనే పంపలేక పోవటం, కొన్ని సార్లు పత్రిక సరిగ్గా అందకపోవటం మొ॥లయిన లోపాలు జరిగాయి. క్షంతవ్యులం! దేవుని కృప వలన మరో సాఫ్ట్‌వేర్ చేయించాము, దాని మీద పని చేస్తున్నాము. ప్రార్థించాలని మనవి.

**– మీ అడ్రసుమీద ఉండే స్పందన సీరియల్ నంబరును ఉత్తర ప్రత్యుత్తరాలలో ఆ నంబరు ఉదహరించటం వలన మీ అడ్రసును కనుగొనటం మాకెంతో సులువు, దయతో మీ కోడ్ నంబరు తప్పక రాయండి.**

– మీరు యం. ఓ పంపేటప్పుడు మీ పూర్తి పోస్టలు అడ్రసు, వివరంగా కేపిటల్ లెటర్స్‌లో రాయాలని మనవి. అడ్రసు అర్థం కాకపోతే మన శ్రమ అంతా వృధా అయిపోతుంది. పోస్టులో మీకు పంపిన స్పందన వెనక్కు వచ్చేస్తుంది.

**– స్పందన అడ్రసుల కొత్త సాఫ్ట్‌వేర్‌లో మీరు పంపిన చందా లేదా కానుక మాకు అందినదని మేము కంప్యూటరులో ఎంటర్ చేయగానే మీకు యస్. యం. యస్ వచ్చే సదుపాయం ఏర్పాటు చేశాము. పాఠకులందరూ మీ మొబైల్ ఫోన్ తప్పక తెలియజేయాలని మనవి, మొబైల్ ఫోన్ లేనివారికి ల్యాండ్‌లైన్ ఫోనే చేసి చెబుతాము.**

# క్లుప్త ప్రసంగాలు



## ఆసక్తి

1. వాక్యము వినుటకు. (అ.కా 17:11)
2. మాటను నెరవేర్చుటయందు. (2రాజు 10:16,17)
3. దేవునికి ప్రార్థన చేయుటలో. (అ.కా 12:5)
4. మంచి విషయములలో. (గలతీ 4:18)
5. దేవుని ప్రజలను గూర్చి. (యోహాను 2:17
6. ధర్మము చేయుటలో. (2కొరింథి 8:16,17,22)
7. తుదమట్టు వరకు. (హెబ్రీ 6:11,12)

## జెకర్యా

1. విశ్వాసము గలవాడు. (లూకా 1:7)
2. క్రయం గలవాడు. (లూకా 1:8)
3. యాజక మర్యాద గలవాడు. (లూకా 1:9)
4. ప్రార్థన చేయువాడు. (లూకా 1:13)
6. దేవుని స్తుతించువాడు. (లూకా 1:23)
7. దేవుని ఆత్మపూర్ణుడు. (లూకా 1:67)

## దేవుని సంఘము

1. దేవాలయము. (1కొరింథీ 3:16,17)
2. వధువు. (హక్కు ప్రకటన 19:7)
3. క్రీస్తు శరీరము. (బాధ్యత, ఐక్యత) (ఎఫెసీ 1:23)
4. వెలుగు. (దృష్టి) (మత్తయి 5:14)
5. ఇల్లు. (విశ్రాంతి) (హెబ్రీ 3:6)
6. ఉప్పు. (రుచి) (మత్తయి 5:13)
7. గొర్రెల మంద. (విధేయత) (అ.కా 20:28)

## స్థిరపడుట (ఎఫెసీ 4:14)

1. స్థిరమైన విశ్వాసము. (అ.కా 16:5, కొలస్స 2:8)
2. స్థిరమైన మనస్సు. (2 పేతురు 3౦17)
3. స్థిరమైన బుద్ధి. (హెబ్రీ 11:27)
4. స్థిరమైన హృదయం(దేవుని పట్ల) (హెబ్రీ 13:9)
5. స్థిరమైన ఉత్సాహము. (హెబ్రీ 3:6)
6. శ్రమలవలన స్థిరత్వం (1థెస్స 3:2)
7. స్థిరమైన చిత్తము. (1 కొరింథీ 7:3)

## యెహోవాను ఆశ్రయించువారు

1. కదిలింపబడరు. (కీర్తన 62:2,6)
2. సమస్తము గ్రహిస్తారు. (సామెతలు 28:5)
3. అపాయము రాదు. (కీర్తన 91:9,10)
4. మేలు కలుగుతుంది. (కీర్తన 118:8,9)
5. వర్ధిల్లుదురు. (2దిన 26:5)
6. ఆయన హస్తం తోడుగా ఉంటుంది. (ఎజ్రా 8:22)
7. ధన్యుడు. (కీర్తన 34:8)

## ప్రార్థన

1. తగ్గింపు ప్రార్థన. లూకా 18:10-14
2. రహస్య ప్రార్థన. మత్తయి 6:6
3. ఎల్లప్పుడు ప్రార్థన. లూకా 21:36,లూకా 18:1
4. పట్టుదల ప్రార్థన. హోషేయ 12:4
5. విసుగక ప్రార్థన. లూకా 18:1
6. ఆసక్తిగల ప్రార్థన. యాకోబు 5:17; 1రాజు 18:41-46
7. అత్యాసక్తితో ప్రార్థన. అ.కార్య 12:5

# MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)

**(A Theological Institute of Vision Natives)**

***Affiliated to Senate of Serampore College (SSC)***



(**Batch of 2010-2011**)

**Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives.* MCT trains nationals as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.**

**COURSES OFFERED**

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | Serampore Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B.D.) | Serampore Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | College Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | College Certificate | 1 Years | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of:

**Master's College of Theology**

Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041,
Andhra Pradesh, South India

Phone No : 0891- 2739803 & 2526342 e- mail : mctvizag@sify.com

# ప్రార్థన వేదిక

1. బి.పరంజ్యోతి - అనంతపూర్
శ్యాంసన్‌ప్రమోద్ వివాహం కోసం
2. బి.మోజెస్ - గుజరాత్
A.P లో ఇల్లు కొనుట కోసం
3. ఎ.ప్రభావతి - చీమకుర్తి
అమ్మాయి కుటుంబం కోసం
4. ఆర్.సరోజని - రాజోలు
పిల్లల భవిష్యత్ కోసం
5. వి.శాంతికుమారి - నిడదవోలు
జీవరత్నంగారి ఆరోగ్యం కోసం
6. సి.హెచ్.విజయకుమారి - రాజమండ్రి
రాజుగారు, నవీన్ కోసం
7. యస్.కుమారి - మచిలీపట్నం
దగ్గు, ఆయసం నుండి స్వస్థత కోసం
8. బి.రాజారావు - గుంటూరు
రెండవ అబ్బాయి ఉద్యోగం, కుటుంబం కోసం
9. వి.యస్.హోషయ - మహబూబ్‌నగర్
వైట్‌ప్యాచ్‌స్ నుండి స్వస్థత కోసం
10. కె.ప్రిస్కిల్ల - జంగారెడ్డిగూడెం
కుమారుడు రాజేష్ కోసం
11. వి.రోజ్‌మేరి - తాడేపల్లిగూడెం
పాప బిందుభార్గవి కోసం
12. జె.సరోజిని - రాజమండ్రి
కుటుంబములో శాంతి సమాధానములు కోసం
13. పి.అప్పలరాజు - అరకులోయ
శేఖర్ వివాహం, ప్రవీణ్ పరీక్షల కోసం
14. పి.మార్క్ - తిరువూరు
జేమ్స్‌విజయ్ కోసం
15. యమ్.ఆనందరాజు - భీమవరం
ప్రసన్నరాణి, ప్రియాంక, ప్రణీత, పునీతకాంత కోసం
16. జి.యమ్.జోసఫ్ - కర్నూలు
భార్య, పిల్లలు, మనుమసంతానం కోసం
17. పి.ఆర్.రాజేశ్వరి - విజయవాడ
ఆర్థిక, ఆరోగ్య సమస్యలనుండి విడుదల కోసం
18. జి.హెచ్.విక్టర్‌జోసఫ్ - ఒరిస్సా
పిల్లల బోర్డుఎగ్జామ్స్ కోసం
19. పి.మిఖాయేలు - గుంటూరు
సొంత ఇంటి కోసం
20. కె.ప్రభాకర్ - కరీమ్‌నగర్
కుటుంబ ఆర్థిక సమస్యలనుండివిడుదల కోసం
21. ఎ.షారోన్‌పాప - కేసరపల్లి
తమ్ముని పిల్లల కోసం
22. బి.దేవిడ్ - కర్నూలు
కిరణ్,సుచరితల సంతానం కోసం
23. ఎ.పుష్పానందం - గుంటూరు
పిల్లల కోసం
24. కె.ఎనోషు - అనంతపూర్
భార్య ఉద్యోగం ట్రాన్స్‌ఫర్, ప్రమోషన్ కోసం
25. పి.జి.కె.వినతి - ఎడ్లపాడు
పిల్లల ఉద్యోగాలు, వివాహాల కోసం
26. కె.రత్నకుమారి - పిఠాపురం
ఇంటర్ సెంకడ్ ఇయర్ పరీక్షలలో విజయం కోసం
27. జె.వి.శాస్త్రి - కర్నాటక
కుటుంబమంతా రక్షింపబడుట కోసం
28. వి.మేరీప్రసాదు - చిత్తూరు
ఉద్యోగంలో దేవుని దయ కోసం
29. యం.యస్.నవనీతమ్మ - విజయవాడ
చందు, బిందుల ఉద్యోగం, వివాహం కోసం
30. పి.మేరీ - నర్సాపురం
పాపకు థైరాయిడ్ నుండి స్వస్థత కోసం

- సాత్విక ఆరోగ్యం కొరకు ప్రార్థించండి -

## మెదడుకు మేత

# విగ్రహముల సంఖ్య పేర్లు 33

కూర్పు - పాస్టర్ పి.ప్రతాప్ కుమార్

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ర్గ | బ్హా | కు | శ | ర్తె | అ | వి | తె | గా | ము | ను | కు | మ | కు | న | గా |
| ము | గో | లె | య | నె | బు | ల్జె | ష్తా | లి | క్కొ | భ | దూ | లె | త | స్రో | పో |
| ర్ప | షీ | మొ | మ్మె | త్బె | హు | మె | లు | ర్తా | య | కు | స్తం | త | మ్మొ | బం | ని |
| స | నె | లు | రి | ను | వ | ష్టా | ఉ | త | రు | బ | షీ | తా | ర | ద్ర | గా |
| ట | కు | ది | డ | మా | మ్మో | బూ | ను | రీ | వ | తు | డ | ద్ర | వ | లె | అ |
| ఘ | ర్ప | ను | ట | దూ | షీ | రి | ఘ | గో | ద్యు | దే | తు | ని | నో | దే | బే |
| తె | గో | వ | కు | పో | పు | అ | త | ప | వి | లు | ప్తు | హ | దే | బో | లు |
| దా | లు | బ | గో | ద | హ | ర | తి | మా | ర్గ | బు | లు | గు | తి | వు | ష్టా |
| ర్తె | ము | కు | యె | హె | రో | చం | గా | నె | క్ష | బూ | ము | ర | ఐ | క్ష | డు |
| ఓ | త్ర | ద్ర | నె | ల్బె | క్కొ | మె | ప | బం | మ | ల్జె | ద్యు | లు | సూ | పో | ము |
| త | క్ష | బో | ఉ | త్త | రీ | షీ | మె | తి | కె | యె | య | బం | త | గా | లు |
| ర్తా | న | అ | తు | కొ | వే | తు | ప్ర | కు | ర్తా | బ | ఐ | వి | ప్తు | రు | పు |
| కు | ద్ర | అ | ర్తె | నో | బ | తు | రో | ష్తా | అ | ష్ట | గ్ర | గు | ఉ | పో | ని |
| ప్తా | చం | ఘ | ర్తి | మె | త్బె | లై | ము | హె | క్ష | హ | య | లు | జు | త | త్బె |
| గో | ర్య | రి | మొ | మెం | దే | క్కో | ర్మె | నో | ము | న | ల | బు | బ్హా | దూ | పై |
| డు | సూ | దే | ని | కె | డ | వి | సు | లు | బ | వ | య | తె | ని | డ | షు |

1. మొలెకు(1రాజు 11:5,7)
2. బయలు(సంఖ్యా 22:41)
3. బయెల్బెరీతు(న్యాయ 8:34)
4. అష్తారోతు(1న్యాయ 10:6)
5. బయెల్జెబూబు(11రాజు 1:2)
6. పోతవిగ్రహములు(11దిన 28:2)
7. దేవతాస్తంభము(ద్వితి 16:21)(మగ)
8. బేలు(యెషయ 46:1)
9. కెమొషు(న్యాయ 11:24)
10. పోతదూడ(ద్వితీ 9:2)
11. బంగారపు దూడలు(1రాజు 12:28)
12. మెరోదకు(యిర్మీయ 50:2)
13. నెబో (యెషయా 46:1)
14. నెహుష్టాను (2రాజు 18:4)
15. వలలు, ఉరులు(హబక్కు 1:16,17)
16. సూర్య, చంద్ర, నక్షత్రములు(ద్వితి 4:19)
17. సుక్కోత్బెనోతు(11రాజు 18:30)
18. నెర్గలు(11రాజులు 17:30)
19. అషీమా(11రాజులు 17:30)
20. నిబ్హాజు(11రాజు 17:31)
21. తర్తాకు(11రాజు 17:30)
22. అద్రమ్మెలెకు(11రాజు 17:30)
23. అనెమ్మెలెకు(11రాజు 17:30)
24. రిమ్మోను(11రాజు 5:18)
25. నిస్రోకు(11రాజు 19:37)
26. ప్రతిమ(సంఖ్యా 33:52)
27. ఐగుప్తుదేవతలు (నిర్గమ 12:12)
28. ద్యుపతి (అ.కా. 14:12)
29. హెర్మె(అ.కా 14:12)
30. తెలియబడనిదేవుడు(అ.కా 17:23)
31. అర్తమెదేవి(అ.కా 19:24)
32. దాగోను(1సమూ 5)
33. ఘటసర్పము(ప్రకటన 13)

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.

2. పూర్తిచేసిన గ.ను.క. లు మార్చి 25లోపు, ఇతర రాష్ట్రాలవారు పత్రిక అందిన వారంలోగా మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు.........................

స్పందన కోడ్ నంబరు ..............................

ఊరి పేరు ............................

## మార్చి గళ్ళ నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ⊗ | 3 | | 4 | | 5 |
| | ⊗ | ⊗ | | ⊗ | 6 | ⊗ | | ⊗ | |
| 7 | 8 | | ⊗ | ⊗ | | ⊗ | 9 | 10 | |
| ⊗ | | ⊗ | 11 | | | | ⊗ | | ⊗ |
| 12 | | | ⊗ | ⊗ | | ⊗ | ⊗ | ⊗ | 13 |
| | ⊗ | ⊗ | ⊗ | 14 | | | ⊗ | 15 | |
| 16 | | 17 | | ⊗ | | ⊗ | ⊗ | | |
| | ⊗ | | ⊗ | ⊗ | ⊗ | 18 | | | 19 |
| ⊗ | ⊗ | 20 | | | ⊗ | | ⊗ | | |
| 21 | | | ⊗ | 22 | | | | ⊗ | |

6

### అడ్డం

1. యేసయ్యకు ఇష్టమైన ఏకాంత ప్రార్థన స్థలం. - - - - (తోట)
3. ఉపదేశమును విడిచిపెట్టక దాని గట్టిగా - - - - - (సామెతలు)
7. జార స్త్రీవలన కలుగు చేటు - - - పండంత చేదు. (సామెతలు)
9. రివర్సైన జ్యోతులు, నక్షత్రాలు - - -
11. ప్రభువు - - - - మనము బ్రతికియుండి ఇది అది చేతుమని చెప్పుకొనవలెను. (యాకోబు)
12. బుద్ధిమంతుడు అపాయము వచ్చుట చూచి - - -
14. మనము గ్రహింపలేని గొప్ప - - - లను ఆయన చేయును. (యోబు)
15. ఎఫ్రాయిము నా - - కుమారుడు కాడా? (యిర్మీయా)
16. యోగ్యురాలు తన - - - - కి కిరీటము (సామెతలు)
18. దేహము - - - - నిమిత్తము కాదు గానీ, ప్రభువు నిమత్తమే. (కొరింథీ)
20. యూదా పాపము... వజ్రపు మొనతో - - - బడియున్నది. (యిర్మియా)
21. దుష్టుల నోరు.... శాపముతోను, కపటముతోను, - - - తోను నిండియున్నది. (కీర్తన)
22. - - - - చీల్చుకొని నీవు దిగివచ్చెదవు గాక! (యెషయా)

### నిలువు

1. మోషే పెద్ద కుమారుడు - - -
2. కష్టమంతయు - - తో కూడిన పనులన్నియు వ్యర్థము...(ప్రసంగి)
4. వేరు పరిశుద్ధములైతే దాని - - - ను పరిశుద్ధములే.
5. తన కార్యము - - - వరకు,... యెహోవా కోపాగ్ని చల్లారదు. (విలాప).
6. క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన - - - - - చొప్పున మీకు దయచేయవలెనని... ప్రార్థించుచున్నాను. (ఎఫెసీ)
8. దావీదు అమాలేకీయుల యొద్దనుండి తిరిగి సంపాదించుకొన్న ప్రదేశము. - - -
10. ప్రభువు నా - - నిలిచి నన్ను బలపరచెను. (తిమోతితో పౌలు) తలక్రిందులు
12. పరలోక రాజ్యము... - - - - ని పుల్లని పిండిని పోలియున్నది. (మత్తయి)
13. నీ కనుదృష్టి - - - - చూడలేనంత నిష్కళంకమైనది కదా! (హబక్కుకు)
15. ఒక పూటి కూటి కొరకు - - - - హక్కును అమ్మివేసిన ఏశావు వంటి భ్రష్టుడైన... చూచుకొనుడి. (హెబ్రీ)
17. శరీరమందు జీవించు - - - - కాలము ఇకమీదట మనుజాశలను అనుసరింపక.. పావముతో జోలిలేకయుండును. (1 పేతురు)
18. రాత్రి నాలుగవ - - - యేసు వారి యొద్దకు వచ్చెను.
19. ఆయన - - - మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యుని వలె వుండెను. (ప్రకటన)

## ప్రత్యేక సంచిక - స్పందన లో
## బ్రదర్ యేసన్న గారి సేవా జీవిత వివరాలతో...



మనకు దేవుడిచ్చిన వరం ప్రియులు బ్రదర్ యేసన్న గారు. నన్ను ఎంతగానో ప్రేమించే ఈ దైవజనునితో గడిపే సమయం ఎంతో ప్రశస్తమైనది. ఆ మధ్యన నేను, దైవజనులు ఆచార్య ఆరార్కే గారు గోరంట్లలోని హోసన్నా ప్రార్దనా మందిరమును దర్శించినపుడు వారు మా యెడల చూపిన ప్రేమ అంతా ఇంతా కాదు. ఆరార్కే గారి స్వస్థలం గోవిందపురం చర్చి నిర్మాణానికి మంచి కానుక అందించారు. దైవజనులతో తమకున్న ఆత్మీయ అనుభవాలన్నింటినీ గుర్తు చేసుకున్నారు. గోరంట్లలోని ప్రార్ధనా మందిరమంతా మాకు చూపించారు. “నిజం చెప్పొద్దూ కొన్ని వేలమంది కూచోటానికి వీలున్న మందిరంలో దేవుని మహిమను, దేవుని ఆత్మ అభిషేకాన్ని అణువణువునా నేను అనుభవించాను”. యేసన్న గారు తనకంటే చిన్నవారిని కూడా దేవుని సేవకులను ‘అన్నా’ అంటూ ఆప్యాయంగా పలుకరిస్తారు. అన్నా, ఏడో తరగతి మూడు సార్లు తప్పినవాణ్ని. రక్తం కక్కుకుంటూ తిరుగుతుంటే ‘యేసయ్య స్పర్శ’ నన్ను అద్భుతంగా మార్చి వేసింది అంటూ దీనసేవకుడిచ్చే సాక్ష్యం దేవునికి మహిమకలిగించేది. బ్రదర్ యేసన్న గారి సందేశాలు, పాటలు విని ప్రభువుకు జీవితాలర్పించుకున్న వారు కోకొల్లలు.

“సాధారణమైన ఒక దైవదాసుని ద్వారా దేవుడు అసాధారణ కార్యాలు జరిగించగలడు” అనటానికి బ్రదర్ యేసన్న గారిలాంటి దైవజనులే గొప్ప రుజువు. నాతోపాటు ప్రియ సోదరులు రెవ. పి.బి రవి ప్రసాద్ గారు అందించే ఈ ప్రత్యేక సంచిక కోసం ఎదురు చూడండి. ప్రార్థించండి.

## విజయవాడ, గుణదలలో శాంతి, సువార్త ప్రార్ధన మందిరం, అనాథ, పేదపిల్లల ఆశ్రమము



స్పందన – సేవియర్స్ హార్ట్‌బీట్ పరిచర్యల్లో మా ప్రియ పాఠకులు ఇంతదనుకా ఎన్నో విషయాల్లో సహకరించారు. దేవుని మహిమ కోసం మీకు తెలియజేసేదేమంటే – పత్రిక ప్రచురణ కాని, స్పందన పరిచర్యల ద్వారా మేము చేసే సేవాకార్యక్రమాలు కాని, కేవలం ప్రభువు మీద ఆధారపడి విశ్వాసంతో కొనసాగించేవి. మీలాంటి అనేకమంది ప్రభువు బిడ్డలు ఈ సేవ కోసం ప్రార్దిస్తున్నారు, సహకరిస్తున్నారు. చాలా మంది సహకరిస్తామని ‘విశ్వాసపు వాగ్ధానాలు’ కూడా చేస్తున్నారు, విశ్వాసపు వాగ్దానం అంటే ప్రతినెలా ఇంతకానుక పంపుతామని ముందుగానే వాగ్ధానం చేయటం. వారి విశ్వాసాన్ని ప్రభువు ఘనపరచి అనుకున్న దానికంటే ఎక్కువ చేయటానికి ప్రభువు కృపచూపుతున్నారని సాక్ష్యమిస్తున్నారు. దేవునికి స్తోత్రాలు. మాతో కలిసి మీరూ ప్రార్దించండి. కావలసిన ఆర్దిక సహకారం ఇవ్వగలవారిని ప్రభువు సిద్దంచేసి ఉంచాడని విశ్వసిస్తున్నాము. ప్రభువును అడగండి, ప్రభువు మీతో మాట్లాడిన ప్రకారం ఈ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాము.

స్పందన, ఇయస్ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ-4.
ఫోన్ 0866-2456547, సెల్ 9490 11 33 00

RNI No: 32106/76 Regd No. VJ/057/2009-11
Licenced to post without pre-payment No. PMG/VJ/PWPP/21/2009-11





డా॥ దేవ గారి

మరో అద్భుత రచన

**భయపడకు!**

**దిగులు పడకు!**

**జడియకు!**

మీ ఆత్మలకు ఉత్తేజం కలిగించి,
అలసిన మీ జీవితాలకు సేదతీర్చే
ఆదరణ సందేశాలు. జీవితంలో
మరింత ఆత్మ విశ్వాసంతో
మిమ్మును ముందుకు నడిపించే
దివ్య వర్తమానాలు.

విరాళము: రూ. 50/- (రిజిష్టర్ పోస్టేజి రూ.10/- అదనం)

మరిన్ని వివరాలకు: స్పందన, ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ -4, ఫోన్: 2456547

విజయవాడ లో

ఏప్రిల్ 3,4,5 తేదిలలో (ఆది సోమ, మంగళ)

**శాంతి, సువార్త మహోత్సవాలు**

(స్థలం త్వరలో తెలియజేయబడును)

సవార్త సంగీతం



డా॥దేవసహాయం దండల గారు

ఎ.ఆర్.స్టీవెన్సన్

బ్రదర్.ఏసన్న గారు
(4వ తేది ప్రసంగించెదరు)

మారుమనస్సుకోసం, మీ క్షేమం కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేయబడును